**బిసిలంతా ఏకమై చట్టసభలలోకి వెళ్లాల్సిన తరుణం వచ్చేసింది. ఇప్పుడు లెక్కలుతీస్తే ఓబిసి జనాభా 60శాతం దాటొచ్చు. దానికనుగుణంగా అన్నిరంగాల్లో ప్రాతినిధ్యం పెరగాలి. చారిత్రాత్మకమైన తప్పిదాలకు బహుజనులు అవకాశం ఇవ్వొద్దు. భవిష్యత్తుతరాలు నిందించకూడదు. ఒబిసిల దీర్ఘకాలిక ప్రయోజనాల సాధన కోసం సాధించేవరకు పోరాడాలి. దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు అర్థాకలితో అలమటిస్తుంటే కార్పొరేట్ల కంపెనీలకు రోజుకు వెయ్యి కోట్ల ఆదాయం వస్తున్నట్టు ఇటీవల ప్రసారంమాధ్యమాల్లో వచ్చింది. ఈ ఆర్థిక దోపిడీని అరికట్టడంతోపాటు దేశంలోని బిసిలకు న్యాయంజరిగేంతవరకు అందరితో కలిసి ఉద్యమించాలి.**

డా.యం. సురేష్ బాబు

ఇటీవల బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కులాల సర్వే 2023 ఫలితాలను విడుదల చేసింది. ఇది ఇతర వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన తరగతులు కలిసి రాష్ట్ర మొత్తం జనాభాలో 63శాతం ఉన్నట్లు వెల్లడించింది. బీహార్‌లో నిర్వహించిన కులగణన మతాన్ని చీల్చేదిగా ఉందని ప్రధాని పరోక్షంగా వెల్లడించారు. అలాగే కులగణన అమలు చేయకుండా చేయాలని సుప్రీంకోర్టులో కేసులు దాఖలు చేశారు. అమ్మా పెట్టదు అడుక్కు తినమని చెప్పదు అన్నట్లుంది కేంద్రం పోకడ. మరోవైపు తెలంగాణలో అరవైశాతం ఉన్న బిసిలకు కేవలం 23 సీట్లు మాత్రమే ఇచ్చారు. దేశంలోని రాజస్థాన్‌లో కులగణన ప్రక్రియ ప్రారంభమైనది. అన్ని రాష్ట్రాలలో బిసి కులగణన జరగాల్సిందే. బిసి ఉద్యమకారులు, దళిత ప్రజాతంత్ర వాదులు, వామపక్షాలు, మేధావులు డిమాండ్ చేస్తున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. కులగణన అనేది జరిగితే ఎవరు ఎంత శాతం ఉన్నారని తెలుస్తుంది. కులగణన చేపట్టక కేవలం ఎనిమిది శాతం ఉన్న ఆర్థికంగా వెనుకబడిన వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పించడం వలన వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. జనాభాలో 57 శాతం ఉన్న వెనుకబడిన తరగతులకు కేవలం 27 శాతం రిజర్వేషన్స్ కల్పించారు. ఓబిసిలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారు. చట్టసభల్లోనే కాదు గ్రామ, మండల స్థాయి ప్రాతినిధ్యం లేని కులాలు అరవైశాతం వెనుకబడిన తరగతులలో ఉన్నాయి. ఇప్పుడు వచ్చే సార్వత్రిక ఎన్నికలలోగా ఓబిసి వాటా భవిష్యత్తు ఏంటో తేల్చాలి. బిసి కులగణన చేపట్టకుంటే కేంద్రంలోని సర్కారుతో తాడోపేడో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని మేధావులు హెచ్చరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇదే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తే రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి ఓట్లు వేయబోమని స్పష్టం చేశారు. రిజర్వేషన్లను ఎత్తేసేలా కేంద్రం వైఖరి ఉంటున్నది. బిసి కుల గణనను చట్టం అనుమతిస్తుందని, కోర్టులు కూడా ఇదే విషయాన్ని చెప్తున్నాయి. బిసి జనాభా లెక్కలు లేకుండా దేశంలోని కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు బడ్జెట్ కేటాయింపులు ఎలా చేస్తారు. కులాల లెక్కలు తేల్చితే విద్యావంతులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు ఎంతమంది ఉన్నారో తేలుతుంది. దేశ సామాజిక, ఆర్థిక ముఖచిత్రం కూడా తెలుస్తుంది. కులగణన జరిగితే రిజర్వేషన్లు పెంచాలని బిసిల నుంచి డిమాండ్ వస్తుందన్న ఉద్దేశంతోనే కేంద్రంలోని సర్కారు ఆ పని చేయడం లేదు. తెలంగాణ, బీహార్, మహారాష్ట్ర, ఒడిశా, జార్ఖండ్, తమిళనాడు ముఖ్యమంత్రులు కులాల లెక్కలు తీయాలని కోరారు. అసెంబ్లీల్లో తీర్మానాలు సైతం చేశారు. ప్రజలంతా వారి కులలెక్కలు తీయాలని కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా బిసి వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నది. రూపాయి ఖర్చు లేకుండా కులగణన చేసే అవకాశం ఉన్నా ఎందుకు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. బిసి జనాభా లెక్కలు బయటకొస్తేనే దోపిడీ చేసేవారికి అడ్డుకట్ట పడుతుంది. అందుకే లెక్కలు బయటకు రాకుండా ఆ వర్గాలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు.



బిసిల పోరాటానికి జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలవాలి. దేశంలో ఓబిసిల్లో 983 కులాలకు ఐదేళ్లుగా ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రయోజనాలు అందట్లేదు. వ్యవస్థలన్నీ పతనమైపోయాయి. నిరుద్యోగం 8.4శాతం పెరిగింది. ప్రభుత్వరంగ సంస్థలు దివాలా తీసేలా చేస్తున్నారు. ఇన్సూరెన్స్, రైల్వే కమ్యూనికేషన్, చివరికి ఇస్రో, హెచ్‌ఏఎల్ ప్రైవేట్‌పరం చేస్తున్నారు. ఆయన ఏదో చేస్తున్నారన్న భ్రమ నుంచి ప్రజలు బయటపడాలి. బిసిల్లోని అన్ని కులాలు ఏకతాటిపైకి వచ్చి రాజకీయంగా బలపడాలి. దేశ జనాభాలో 57 శాతం బిసిలే ఉన్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం రిజర్వేషన్లు ఇవ్వకపోవడం బాధాకరం. కులాల లెక్కలు తీయకపోతే కేంద్ర ప్రభుత్వం గద్దె దిగిపోవాల్సిందే. ఇప్పటివరకు వారి వాటాతోపాటు బిసిలకు వచ్చే వాటాను కూడా అనుభవిస్తున్నారు. కులం పేరుతో వివక్షకు గురైన వర్గాల వారికి సమ ప్రాతినిధ్యం దక్కించడం కోసమే రిజర్వేషన్ల వ్యవస్థ అని రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4)లలో స్పష్టంగా పేర్కొనబడింది. ఆర్థిక ప్రాతిపదికన ఇవ్వాల్సినవి సంక్షేమ పథకాలు మాత్రమేనని, ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఈబిసి వర్గాలకు ఎక్కడ నుంచి వచ్చింది. రిజర్వేషన్‌కు ప్రాతిపదిక కులం (సామాజిక వెనుకబాటు) మాత్రమే. కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి అంతా తారుమారు అవుతుంది. మండల్ కమిషన్ రిపోర్టు ప్రకారం ఓబిసిల జనాభా 54 శాతం, అగ్రకులాల జనాభా ఎంత అనేది తెలియకుండా వారికి పది శాతం రిజర్వేషన్లేనా? అసలు ఏ లెక్కల ప్రకారం పది శాతం కేటాయించారు అనే దానిపై చర్చ జరిగినట్లు లేదు. తీర్పు వెలువరించే ముందు ఓసిల జనాభాను సుప్రీం శాస్త్రీయ లెక్కలు లేకపోవడంతో పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. రిజర్వేషన్లు 50 శాతం దాటొచ్చు అన్న సుప్రీం తీర్పు వెనుకబడిన తరగతులు అనుకూలంగా మలచుకుని జనాభా దామాషా ప్రకారం ఓబిసిలకు 54శాతం రిజర్వేషన్ల కోసం పోరాడాలి. సమగ్రంగా, శాస్త్రీయంగా అన్ని కులాల లెక్కలు తీయాలి. వేరే అంశాలు పక్కన పెట్టి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి. మండల్ మహనీయుడే మనకు మార్గదర్శి. ఇదే అంశంపై దేశవ్యాప్త చర్చ జరగాలి. రిజర్వేషన్లు 50 శాతం దాటొచ్చు అన్న సుప్రీంతీర్పు ప్రకారం ఓబిసిలకు 54 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. లేదా సమగ్రమైన శాస్త్రీయమైన కులగణన ద్వారా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలి. బిసి బిల్లును పార్లమెంటులో అడ్డుకొని బిసిలకు దక్కకుండా అప్పట్లో కేంద్రంలో ఉన్న పార్టీయే చేసిందనే ఆరోపణలున్నాయి. బిసి కులగణనను చేయకుండా మొత్తం బిసి, ఎస్సీ,ఎస్టీ మైనార్టీల చట్టసభలలోని ఎంపిలు, ఎమ్మెల్యేల సీట్లు అన్ని కేంద్రప్రభుత్వంలోని అగ్రవర్గాలు, అగ్రకులాలు అనుభవిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో బిసిలకు ఎక్కువ సీట్లు ఇచ్చే పార్టీలకు పట్టం కట్టాలి. బిసిలంతా ఏకమై చట్టసభలలోకి వెళ్లాల్సిన తరుణం వచ్చేసింది. ఇప్పుడు లెక్కలుతీస్తే ఓబిసి జనాభా 60శాతం దాటొచ్చు. దానికనుగుణంగా అన్నిరంగాల్లో ప్రాతినిధ్యం పెరగాలి. చారిత్రాత్మకమైన తప్పిదాలకు బహుజనులు అవకాశం ఇవ్వొద్దు. భవిష్యత్తు తరాలు నిందించకూడదు. ఒబిసిల దీర్ఘకాలిక ప్రయోజనాల సాధన కోసం సాధించేవరకు పోరాడాలి. దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు అర్థాకలితో అలమటిస్తుంటే కార్పొరేట్ల కంపెనీలకు రోజుకు వెయ్యి కోట్ల ఆదాయం వస్తున్నట్టు ఇటీవల ప్రసారంమాధ్యమాల్లో వచ్చింది. ఈ ఆర్థిక దోపిడీని అరికట్టడం తోపాటు దేశంలోని బిసిలకు న్యాయంజరిగేంతవరకు అందరితో కలిసి ఉద్యమించాలి. ●

# మేనిఫెస్టోలోని హామీలు నెరవేరుస్తారా?



ఫిరోజ్‌ఖాన్
సీనియర్ జర్నలిస్టు

ఎలక్షన్ షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 30న ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. పార్టీలు సైతం విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ఈనెల 15న మేనిఫెస్టోను విడుదల చేస్తామని అధికార బిఆర్‌ఎస్ ప్రకటించింది. ఇంకా కసరత్తు జరుగుతున్నదని కాంగ్రెస్‌పార్టీ చెబుతున్నది. ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నామని బిజెపి పేర్కొంటున్నది. దీంతో ప్రజలకు ఏం కావాలో ప్రధాన పార్టీలు ఇప్పటికీ తెలుసుకోలేకపోతున్నాయా అనే అనుమానం వ్యక్తమవుతున్నది. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో తీవ్ర జాప్యమున్నా ఎన్నికల కదనరంగంలో మాత్రం కాంగ్రెస్ ముందుగానే దూకిందని చెప్పాలి. గత మేలో వరంగల్‌లో రాహుల్ గాంధీతో సభ నిర్వహించి 'రైతు డిక్లరేషన్‌'ను 'హస్తం' పార్టీ ప్రకటించింది. అధికారంలోకి వస్తే రైతులకు ఏమేం చేస్తామో ఆ డిక్లరేషన్‌లో పేర్కొన్నది. ఆ తర్వాత ఎస్సీ,ఎస్టీ, యూత్ డిక్లరేషన్లను ప్రకటించింది. దీంతోపాటు మహిళా, బిసి, వివిధ డిక్లరేషన్లను ప్రక టించడానికి సిద్ధమవుతున్నది. మరోవైపు ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాయి. అయితే మేనిఫెస్టోను ఇప్పటికీ ఎందుకు ఫైనల్ చేయడం లేదనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. కమిటీ ఇంకెంత కాలం అభిప్రాయాలను సేకరిస్తుందోననే అనుమానం కాంగ్రెస్ కార్యకర్తల్లోనే నెలకొన్నది. ఈ కసరత్తును త్వరగా ముగించి మేనిఫెస్టోను ప్రకటించకపోతే వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడం కష్టమవుతుందని పార్టీ కేడర్ అభిప్రాయపడుతున్నది. అందరి కంటే ముందే అభ్యర్థులను ప్రకటించి దూకుడు మీదున్న బిఆర్‌ఎస్ ఇప్పటికీ తన మేనిఫెస్టోను విడుదల చేయలేదు. అయితే అక్టోబరు 15న రిలీజ్ చేస్తామని ఇటీవల డేట్‌ను ఫిక్స్ చేసింది. పదేళ్లుగా అధి కారంలో ఉన్న బిఆర్‌ఎస్ ప్రజలకు ఏం కావాలో ఇంకా తెలుసు కోలేకపోయిందా అనే ప్రశ్న సామాన్యుల నుంచి వ్యక్తమవుతు న్నది. గత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను బిఆర్‌ఎస్ పూర్తి స్థాయిలో నెరవేర్చలేకపోయింది. దీంతో ఇష్టానుసారంగా హామీలు ఇచ్చేస్తే బడ్జెట్ సెట్ చేయడం కష్టమేనని బిఆర్‌ఎస్‌కు అనుభవపూర్వకంగా తెలుసు. దీంతో అధికారంలో ఉన్నప్పుడే గృహలక్ష్మి, బిసి, మైనార్టీలకు చేయూత లాంటి స్కీమ్స్‌ను ముందుగానే ప్రవేశపెట్టి అమలును స్టార్ట్ చేసింది. అయితే తూతూ మంత్రంగా అమలు చేయడంతో వీటివల్ల ప్రజల్లో పార్టీ పట్ల పాజిటివిటీ రాలేదు. మరోవైపు కాంగ్రెస్ హామీల వర్షం కురిపిస్తుండడంతో తప్పనిసరిగా మేనిఫెస్టోలో పలు హామీలను చేర్చేందుకు బిఆర్‌ఎస్ రెడీ అయినట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా మహాలక్ష్మి పేరుతో 'హస్తం' ఇచ్చిన గ్యారంటీలకు దీటుగా మహిళల కోసం కొత్త స్కీమ్‌ను ప్రవేశపెట్టాలని బిఆర్‌ఎస్ భావి స్తున్నది. మహిళల కోసం బిఆర్‌ఎస్ తెచ్చే స్కీమ్ ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ చేస్తుందని మంత్రిఒకరు వ్యాఖ్యానించడం ఇందుకు నిదర్శనం. అయితే మేనిఫెస్టో రిలీజ్‌లో ఆలస్యం చేస్తుండడంతో అది పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లగలమా అనే అనుమానం క్షేత్రస్థాయి కార్యకర్తల నుంచి వ్యక్తమవుతున్నది. కర్ణాటక ఎలక్షన్స్ కంటే ముందు తెలంగాణలో బిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపినే. అయితే కన్నడ ఓటర్లు బిజెపిని తిరస్కరించడంతో తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగింది. మరోవైపు బండి సంజయ్‌ను స్టేట్ చీఫ్ పదవి నుంచి తొలగించడంతో బిజెపి పతనం మొదలైంది. అయితే మేనిఫెస్టో తయారీని ఆపార్టీ లైట్ తీసుకుంటున్నట్లు అర్థమవుతున్నది. తాము ఉచితాలకు వ్యతిరేకమని ఇప్పటికే పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకులు బహిరంగంగానే చెబుతారు. సంక్షేమమే తమ ధ్యేయమని చెబుతారు. దీంతో బిజెపి మేనిఫెస్టో పట్ల ప్రజల్లోనూ ఆసక్తి కనిపించడం లేదు. అందుకే మేనిఫెస్టో రూపకల్పనపై పార్టీ అంతశ్రద్ధ తీసుకుంటున్నట్లు కనిపించడం లేదు. షెడ్యూల్ రావడానికి ఐదు రోజుల ముందు మాజీ ఎంపి వివేక వెంకటస్వామి నేతృత్వంలో మేనిఫెస్టో కమిటీని ఆ పార్టీ ఏర్పాటు చేసింది. అయితే ఆ కమిటీ కూడా మేనిఫెస్టోపై పూర్తిస్థాయిలో కసరత్తు చేస్తున్నట్లు కనిపించడం లేదు. ఇప్పటికీ అభిప్రాయాల సేకరణలోనే ఆ కమిటీ ఉన్నది. మరోవైపు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉచితవిద్య, ఉచిత వైద్యం, అందచేస్తామని ప్రకటించారు. ఇది నోటిమాటగానే తప్పా దీన్ని ఎలా అమలు చేస్తారో క్లారిటీ ఇవ్వలేదు. అయితే దశాబ్దాలుగా ప్రజలను పాలించిన, పాలిస్తున్న పార్టీలు ప్రజలకు ఏం కావాలో ఇప్పటికీ తెలుసుకోకపోవడం విడ్డూరంగానే ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ●

# ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులు ఆగేదెప్పుడు?

డాక్టర్ కె.ఆసయ్య

ఇజ్రాయెల్‌పై పాలస్తీనా టెర్రరిస్టు గ్రూపు హమాస్ జరిపిన మిస్సైళ్ల దాడులు హఠాత్తుగా చేయడం వలన దాదాపు 300 మంది మరణించగా 1750 మందికిపైగా గాయపడడం ప్రపంచ దేశాలను విస్మయానికి గురి చేసింది. శనివారం ఉదయం హమాస్ మిస్సైళ్లను ఇజ్రాయెల్ ప్రజల నివాసాల మీద వేయడంతో వెంటనే ఇజ్రాయెలీ సైన్యం తిరిగి దాడులు చేయడంతో పాలస్తీనీయులు చనిపోవడంతో 1600 మంది గాయపడడం జరిగింది. ఇజ్రాయెల్ ప్రధాని నేతానాహ్యూ దేశంలో అత్యయిక పరిస్థితిని ప్రకటించారు. దానితో పాలక ఆర్మీ త్రివిధ దళాలు అప్రమత్తమై యుద్ధసన్నద్ధులు అయ్యాయి. హమాస్ పాలస్తీనీయులకు సౌది అరేబియా, ఇరాన్‌లు మద్దతు ప్రకటించాయి. వీటికి తోడు పాలస్తీనీయులకు రష్యా దాని మిత్ర దేశాలు కూడా మద్దతు ప్రకటించాయి. ఇజ్రాయెలు అత్యయిక పరిస్థితికి, ఇజ్రాయెలు దాడులకు అమెరికా అన్ని విధాలుగా మద్దతును తెలిపింది. యుద్ధానికి కావలసిన యుద్ధ సామాగ్రి మోరల్ సపోర్టు చేయడానికి నిర్ణయించింది. పాలస్తీనా ప్రాంతంలోని గాజా ప్రాంతంలో బంకర్లలో నివసిస్తూ హఠాత్తుగా ఇజ్రాయెలీయుల మీద దాడులు చేయడానికి సిద్ధంగా ఉండి సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నారు. ఇటీవల కాలంలో ఇజ్రాయెల్ రాజకీయ అధికారం బలహీనమవ్వడం అంటే నెతానాహ్యూకు, తమ పార్టీకి పూర్తి మెజార్టీ ఎన్నికలలో లభించకపోవడంతో నెతానాహ్యూ మూడు నెలల్లో ఎన్నికలు మూడు సార్లు జరగడంతో నెతానాహ్యూకు పూర్తి మెజార్టీ లభించకపోవడంతో ఆ ప్రభావం ఇంటెలిజెన్సు, సర్వయిలెన్సు, సిస్టమ్స్, రక్షణ, త్రివిధ దళాలు పట్టుపై లూస్‌నెస్ ఏర్పడి అప్రమత్తత రక్షణ వర్గాలలో కరవైంది. ఇజ్రాయెలు ఆక్రమిత పాలస్తీనా ప్రాంతమైన గాజా ప్రాంతంలో దాగిన హమాస్ ఉగ్రవాదులు అదనంగా ఎంచుకొని ఇజ్రాయెలీయులపై దండయాత్రకు పాల్పడి విచ్చలవిడిగా మిస్సైళ్లను ఉపయోగించి పౌరులపై వదిలింది. దీనికి స్పందించిన ఇజ్రాయెల్/ రక్షణ దళాలు దాడులు చేశాయి. విజయవంతంగా హమాస్ దాడులను తిప్పికొట్టినాయి. ఈ ఇజ్రాయెలు మధ్య ఆసియా దేశాలతో కలిసి పనిచేయడానికి ఇటీవల సంయుక్తంగా పనిచేయడానికి నిర్ణయించాయి. అరబ్బులు, యూదులు, ముస్లింలు మధ్య నుంచి ఆలోచనలు చోటు చేసుకొన్నా వాటిని అమలు చేయడం ద్వారా మధ్య ఆసియా దేశాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంచుకొనే లోపల హమాస్ దాడులవల్ల అన్ని ఆశల మీద నీళ్ల చల్లినట్లయింది. తిరిగి పాత వైరుధ్యాలకు జీవం పోసుకున్నట్లయింది. 1948 మే 16న ఇజ్రాయెల్ బెల్‌ఫోర్టు ప్రకటనతో అవతరించాక అరబ్బు దేశాలు ఈజిప్టు, సిరియా, లెబనాన్, తదితర దేశాలు దాడులు చేశాయి. పలుసార్లు ఇజ్రాయెల్ యూదులను మట్టుపెట్టాలని ఎంచి ఎన్నోసార్లు దాడులు చేశాయి. అయినా ఇజ్రాయెలుకు అగ్రరాజ్యం పెద్ద దేశాలు సహకారంతో అరబ్బు దేశాలను ఇజ్రాయెలు నియంత్రించగలిగింది. 1973, 1977 లలో అరబ్బులను కలిసి కట్టుగా



యుద్ధం చేయగా ఇజ్రాయె యూదులదే పైచేయి అయింది. ఇజ్రాయెల్‌ను సుయాజ్ కాలువ, గాజాస్ట్రిప్ ప్రాంతంలో సముద్ర వాణిజ్యాన్ని నియంత్రించుటకు అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్, జర్మనీల మద్దతు విజేతగా నిలబడటయే కాక ఇజ్రాయెలు గెరిల్లా టాక్టిక్ యుద్ధం దాడులకు జయించి అగ్రరాజ్యం అమెరికాకు మద్దతుతో నిలదొక్కుకున్నదనుట సత్యదూరం కాదు. ఇజ్రాయెల్ యూదులు తెలివి మంతులు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత పెద్ద దేశాలకు యూదులకు విరుద్ధంగా పనిచేయగా మొత్తం యూదులు ఐరోపా, అమెరికా తదితర దేశాలకు తరలిన యూదులు ఇజ్రాయెల్‌కు మద్దతు తెలుపుతూ సహాయపడ్డారు. ముఖ్యంగా అమెరికా చేరిన యూదులు షిప్పింగ్, రవాణా, ఎయిర్ స్పేస్ రంగంలోను, ఆయుధాల ఉత్పత్తి రంగంలో వెలుగొంది మొత్తం అమెరికా బ్యాంకు లను బలపరిచి ధనిక దేశం చేశారు. అంతేగాక అమెరికా బ్యాంకుల నుంచి యూదులు తమ డిపాజట్లు తీసుకుంటే ఆ బ్యాంకులు గుల్లపోయి దివాలా తీస్తాయి. అందుకే అన్ని రంగాల్లో యూదులు వ్యాపారాలను ప్రోత్సహించి తద్వారా అమెరికన్లు ఇజ్రాయెలును మద్దతునిచ్చేట్లు చేసుకొన్నారు. మరో విధంగా చూసినా యూదులకు ప్రపంచంలో ఏకైక దేశం ఇజ్రాయిల్. దీనికి అన్ని రకాలుగా సపోర్టు పలుకుతున్నారు. యూదులు నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు తెలివిమంతులని పేరు పొందారు. ప్రపంచంలో నోబెల్ బహుమతులను సాధించుకున్న శాస్త్రవేత్తలలో యూదులే అధికంగా ఉండటం గమనార్హం. ఇజ్రాయెలు ఆరోగ్యం, వైద్యరంగం వ్యవసాయంలలో ప్రసిద్ధి చెందింది. నూతన ఆర్థిక వంగడాలు విత్తనాలు కనిపెట్టడం, స్ప్రింకర్‌ఇరిగేషన్ అభివృద్ధి తయారుచేసిన శాస్త్రవేత్తలున్నారు. మానవ బాంబునూ కనిపెట్టింది కూడాయూదులే. ఎ.కె 47 గన్‌లను ఫైటర్ హెలికాప్టర్లను ప్రపంచానికి అందించిన వారు కూడా ఆయా దేశాలలో నివసించిన యూదు శాస్త్రవేత్తలే కారణం అయ్యారు. దానితో ఇజ్రాయెల్‌పై చుట్టుపక్కదేశాలు అసూయా, ద్వేషం, కార్పణ్యంతో తరచు ఇజ్రాయెలీ యూదులపై యుద్ధం చేయడం, వారిని నష్టపరచడం సహజంగా జరుగుతూనే ఉండేది. ఇప్పుడు మరి రెండు దశాబ్దాలుగా శాంతియుతంగా ఉన్న దేశపు చుట్టుపక్కల అరబ్బుదేశాలు కక్షకట్టి యూదులపై దండెత్తి యుద్ధంచేసి నష్టపరుస్తున్నాయి. అంతేగాక హమాస్ అనే ఉగ్రవాద సంస్థ పాలస్తీనీయులది. యూదులను నాశనం చేసి యూదులకు ఇజ్రాయెలీ లేకుండా చేయడానికి హమాస్ 1996లో ఏర్పడింది. ఆనాటి నుండి హమాస్ అరబ్బుల మద్దతు ఉగ్రవాద వ్యవస్థగా పనిచేస్తుంది. ఇజ్రాయెలీయులు దేశాన్ని ఐక్యరాజ్యసమితి టెర్రరిటస్టు దేశంగా ప్రకటించింది. ఆ తరువాత ఇజ్రాయెలు దేశంలో ఎన్నో ఉగ్రవాదాలుకు మద్దతునిస్తూ వస్తుంది. ఇజ్రాయెలు దేశం మానవ బాంబు తయారు విధానాన్ని రహస్య వ్యవస్థ ద్వారా అందించడమేకాక ఆయా మిలిటరీ గ్రూపులకు శిక్షణ, తర్ఫీదునివ్వడం ద్వారా లాభాలు పొందుతుంది. యూదు దేశం వారు ఎప్పుడు అర్బు దేశాలతో ఘర్షణ, దాడులు, యుద్ధాలకు తరచు తోడ్పడుతుంది. ఇప్పుడు అవే ఉగ్రవాదులు హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసి సామాన్య ప్రజలకు ఎన్నో ఇబ్బందులు సృష్టించుతున్నారు. ఇజ్రాయెలు దేశంలో యుద్ధం వచ్చినప్పుడు బంకర్లలో తలదాచుకొంటారు. ఇజ్రాయెలు హమాస్ దాడుల వలన దేశంలో అత్యయిక పరిస్థితి విధించి ఎదురు దాడులతో గాజాలో ఉన్న హమాస్ ఉగ్రవాదులను మట్టుపెట్టింది. ఇరాన్, సౌదీ అరేబియాకు అమెరికా ఇచ్చిన డబ్బుతోనే తిరిగి యూదుల మీద దాడులు చేసి మట్టుపెట్టడానికి ప్రయత్నించి వారే మట్టి కలిసిపోవడం జరిగింది. ఇందుకు ఇజ్రాయెల్‌కు అమెరికా ఆర్థిక, ఆయుధ సహాయం సాంకేతిక పరిజ్ఞానమే కారణం. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గుంటూరు వార్త

# కొనసాగుతున్న రిలే దీక్షలు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 12 ప్రభాతవార్త : పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద 30వ రోజు గురువారం టిడిపి నాయకులు మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను నిరసిస్తూ రిలే దీక్షలు కొనసాగించారు. కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. దీక్షను ప్రారంభించిన టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ అభివృద్ధి ప్రధాన చంద్రబాబునాయుడు విడుదలను ఆకాంక్షిస్తూ దేవాలయాల్లో,



ప్రార్థనాలయాల్లో పూజా కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు. మరో వైపు టిడిపితో పాటు జనసేన, సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు దీక్షలను కొనసాగిస్తున్నారని తెలియజేశారు. ఎటువంటి ఆధారాలు లేకున్నా చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వ హయాంలో ఉపాధి అవకాశాలే లేవన్నారు. నాలుగున్నరేళ్ళుగా ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఎంతో బాధ పడుతున్నారని తెలిపారు. టిడిపి శ్రేణులను బలహీన పరిచేందుకు కుట్ర జరుగుతుందన్నారు. చంద్రబాబునాయుడును అరెస్ట్ చేయడం దుర్మార్గమని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్, షరీఫ్, బొడ్డపాటి పేరయ్య, వాసిరెడ్డి రవి, సిపిఐ నాయకులు కాసా రాంబాబు, కాంద్రాతి సాంబయ్య, మహేష్, వీరయ్య, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి దసరా మహోత్సవాలు



గుంటూరు కల్చరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త : సంపత్‌నగర్ శ్రీ శారదా పరమేశ్వరీ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈనెల 14నుంచి దసరా మహోత్సవాలు జరుపుకోనున్నట్లు వేద పండితులు విష్ణుభట్ల ఆంజనేయచయనులు తెలిపారు. 20న సరస్వతి పూజ, 22న కాత్యాయిని వ్రతం, 23న చండీహోమం పూర్ణాహుతి, 25రథోత్సవం జరుగుతాయన్నారు. ప్రతిరోజు అమ్మవారికి విశేషాలంకరణ, కుంకుమార్చన, గోపూజ, సువాసినీ పూజ జరుగుతాయని ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

**--మారుతీనగర్‌లో:** మారుతీనగర్‌లోని శ్రీమారుతీదేవాలయంలో ఈనెల 15నుంచి దసరా మహోత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ తెలిపారు. ప్రతిరోజు అమ్మవారికి విశేషాలంకరణలు, చండీపారాయణ, కుంకుమార్చనలు, సువాసినీ, బాల, కుమారి పూజలు జరుగుతాయన్నారు.

# జీఓ 84ను అమలు చేయండి

గుంటూరు నగరపాలక సంస్థ, అక్టోబర్ 12, ప్రభాతవార్త : విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పురపాలక శాఖ మంత్రిగా ఉన్నప్పటి నుంచి అంటే నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ టీచర్స్ యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ విడుదల చేయాలని కోరుతూ ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఏలాంటి అభిప్రాయ సేకరణ లేకుండానే మున్సిపల్ టీచర్స్‌ను స్కూల్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ అధీనంలోనికి తీసుకెళ్ళి, ఈ రోజు సర్వీసు రూల్స్ విడుదల చేయడానికి ఏకాభిప్రాయం పేరుతో మున్సిపల్ టీచర్స్‌కు అన్యాయం చేయడం దురదృష్టకరమన్నారు. జీఓ 84/2022 ప్రకారం స్కూల్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ జిల్లా పరిషత్తు, ప్రభుత్వ ఉపాధ్యాయులకు వేర్వేరుగా ఏర్పాటు చేసిన మాదిరి మున్సిపల్ ఉపాధ్యాయులకు కూడా సెట్ ఆఫ్ సర్వీసు రూల్స్ విడుదల చేయాలని స్పష్టంచేశారన్నారు. మున్సిపల్ ఎడ్యుకేషనల్ యూనిఫైడ సర్వీసు రూల్స్ విడుదల చేసి మున్సిపల్ టీచర్స్‌కి ప్రమోషన్ సైకిల్ ఏర్పాటు చేయాలని స్కూల్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ వారిని కోరుతూ లేని పక్షంలో తగు న్యాయం కోసం ఏపి హైకోర్టును ఆశ్రయించడం రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించడం జరిగిందన్నారు.

# మున్సిపల్ హైస్కూల్లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం

గుంటూరు నగరపాలక సంస్థ, అక్టోబర్ 12, ప్రభాతవార్త : నగరపాలక సంస్థ వెంగళరావునగర్‌లోని బాలికల ఉన్నత పాఠశాల్లో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఎస్సె రైటింగ్, డ్రాయింగ్ పోటీలు సహృదయ సేవా సంస్థ తరపున డైరెక్టర్ సుద్దపల్లి రవీంద్ర నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సహృదయ సేవా సంస్థ ప్రతినిధులు డేవిడ్, శేషగిరి సర్టిఫికేట్లు, బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయులు పి.రమేష్, ఉపాధ్యాయులు ఎ.జ్యోతి, వి.సరస్వతి, జి.సునీత, ఎం.నిర్మల, టి.రాజ్యలక్ష్మీ, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ ఆరుమళ్ళ చెంచు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ఆడపిల్లల హక్కుల గురించి, వారు సమాజంలో మెలగాల్సిన విధానం గురించి వివరించి చెప్పారు. ఎం నిర్మల కుటుంబంలోనూ బడిలోనూ సమాజంలోనూ ఆడపిల్లలు నడవాల్సిన సత్ప్రవర్తన గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏ.జ్యోతి కృతజ్ఞతలతో సమావేశం ముగిసింది.

# ఐకమత్యంతోనే యుజిసి పెన్షనర్ల సమస్యల పరిష్కారం

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త : ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యారంగంలో మూడున్నర దశాబ్దాలకు పైగా సేవలందించిన అధ్యాపకులు పదవీ విరమణ అనంతరం తమకు రావలసిన పెన్షన్ ఇతర అలవెన్స్‌ల కోసం సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరవు పేర్కొన్నారు. స్థానిక బ్రాడీపేట శ్రీమాజేటి గురవయ్య డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో "యునైటెడ్ యుజిసి పెన్షనర్స్ అసోసియేషన్"ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత ఉపాధ్యాయ, అధ్యాపక ఉద్యమనేత, మాజీ ఎమ్మెల్సీ ఎంజె మాణిక్యరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ 2004 సంవత్సరానికి తదనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పదవీ విరమణ అనంతరం గౌరవంగా, హక్కుగా పొందే పెన్షన్‌ను రద్దుచేసి రకరకాల




సీ్కములు పేరుతో ఉద్యోగుల నడ్డి విరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. గౌరవాతిథి మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగంలో కీలక భాగస్వాములలైన ఉద్యోగుల జీత భత్యాలతో అట్టడుగు ప్రజల జీవన ప్రమాణాల కోసం సంక్షేమ పథకాలను కూడ అమలు చేయడం ప్రభుత్వాల బాధ్యత అని తెలియజేశారు. జిలిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి.రాజగోపాల్ మాట్లాడుతూ విశ్రాంత యూజిసి ఉద్యోగులు ఈ కేవైసీ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం ద్వారా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతినెలా పింఛను ఇతర అలవెన్సులు పొందవచ్చని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన యునైటెడ్ యుజిసి పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రొఫెసర్ వెన్నిశెట్టి సింగారవు మాట్లాడుతూ యుజిసి పెన్షనర్స్ అసోసియేషన్ రాజకీయాలకతీతంగా తమ సమస్యలపై సంఘటితంగా తమ ఐకమత్యంతో కృషిచేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి.విజయ్‌కుమార్ కార్యదర్శి డాక్టర్ మంచాల జోస్‌బబు, సహాయ కార్యదర్శులు డాక్టర్ జి.సుధాకర్, కె.ఉపాధ్యాయ, మహిళా ప్రతినిధి డాక్టర్ వై.భాను భవాని, కోశాధికారి డాక్టర్ సిహెచ్ శ్రీరామ్మూర్తి, కార్యవర్గ సభ్యులు డాక్టర్ పి.శ్రీనివాసరావు, కె.వి.కృష్ణారావు, ఏ.అజయ్‌కుమార్, జి.సాంబశివరావు, పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అంబటి, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, కలెక్టర్ శివశంకర్, జేసి శ్యామ్‌ప్రసాద్ తదితరులు

# జగనన్న కాలనీలతో - పేదింటికల సాకారం

## మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త : అర్హతే ప్రామాణికంగా, పారదర్శకంగా, పేదింటికల సాకారమైంది. బడుగు, బలహీన, పేద వర్గాల శాశ్వత చిరునామాగా జగనన్న కాలనీ నిలిచిందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. గురువారం మండలంలోని ధూళిపాళ్ళ పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జేసి శ్యామ్‌ప్రసాద్, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ముందుగా జగనన్న కాలనీకి 27 ఎకరాల భూమి ఇచ్చిన రైతులను అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. ఐదు లక్షల నివాసాలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభిస్తున్నారని, దీనిలో భాగంగానే ధూళిపాళ్ళలో కూడా సామూహిక గృహ ప్రవేశాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ధూళిపాళ్ళ కాలనీ నిర్మాణంలో సహకరించిన నాయకులు రాయపాటి పురుషోత్తమరావు, అబ్బూరి వీరాంజనేయులు, ధూళిపాళ్ళ సొసైటీ ఛైర్మన్ శివన్నారాయణలను వేదికపై అభినందించారు. నరసరావుపేట ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఇంతటి సుందరమైన నిర్మాణాలకు



వనరులు, వస్తువులు కల్పన సమిష్టి కృషితోనే సాధ్యమైందన్నారు. హైవే పక్కనే కాలనీ నిర్మాణం చేయటం అభినందనీయమన్నారు. నవంబర్ చివరిలోగా పేరేచర్ల - కొండమోడు హైవే పనులు ప్రారంభమవుతాయని ఆయన వివరించారు. కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ జిల్లాలో లక్షా పది వేల పట్టాలు మంజూరు చేయగా 40 వేల నివాసాలు ప్రారంభించారని, వాటిలో 9 వేలు పూర్తయ్యాయన్నారు. ఒక్క ధూళిపాళ్ళలోనే 300లకు పైగా నివాసాలు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. 1130 పట్టాలు ఇక్కడ మంజూరు చేశామన్నారు. ఇల్లు నిర్మించడం తేలికే గాని ఒక కాలనీని నిర్మించడం అంటే చాలా కష్టమన్నారు. ముందుగా నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గృహ నిర్మాణాలు పూర్తయిన పలువురి లబ్దిదారుల నివాసాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ, తహశీల్దార్ సురేష్, ఎంపిడిఓ, పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటికోసం రైతన్నల కష్టాలు కనిపించడంలేదా? : పత్తిపాటి ఆగ్రహం

నాదెండ్ల, అక్టోబర్12, ప్రభాతవార్త: సాగునీటికోసం రైతన్నలు పడుతున్న కష్టాలు ముఖ్యమంత్రి జగన్‌కు కనిపిస్తున్నాయా, కళ్లముందే పంటలు ఎండిపోతున్న రైతులకు దిక్కెవరనిమాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. జగన్‌రెడ్డి నిర్లిప్తత, అసమర్ధత, ముందుచూపులేమితో పొలాలన్నీ బీడుగా మారాయన్నారు. నాదెండ్ల మండలం కనపర్రు పంచాయితీ పరిధిలోని మల్లాయిపాలెంలో బీడులుగా మారిన పొలాలను గురువారం గుంటూరు మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావుతో కలసి ప్రత్తిపాటి, టిడిపి నాయకులు పరిశీలించారు. పొలాలను సందర్శించిన తరువాత రైతులతో మాట్లాడారు. వర్షాలు లేక



సాగునీటిని విడుదల చేయకపోవడంతో పొలాలు బీడు భూములుగా మారాయని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. సాగర్ కింద పంటలు సాగుచేస్తున్న రైతుల ఆశలన్నీ అడియాశలయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు అందరక వందల ఎకరాలు నెర్రెలు వాడుతుండగా, లక్షల రూపాయిలు పెట్టుబడిపెట్టిన రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఓ వైపు కరువు, మరోవైపు జగన్‌రెడ్డి అలసత్వంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీజన్‌లో ఆయకట్టుకు నీటికోటాపై ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళిక విడుదల చేయకపోవడం, ఆరుతడి పంటల పేరుచెప్పి చేతులు దులుపుకోవడం తప్ప ముఖ్యమంత్రి, వ్యవసాయ, నీటిపారుదల మంత్రులు ఈ ప్రాంత రైతులకు ఏం చేశారో చెప్పాలని ప్రత్తిపాటి నిలదీశారు. ఇప్పటికే తీవ్ర వర్షాభావంతో ఖరీఫ్‌ను కోల్పోయిన సాగర్ రైతులకు వచ్చే సిజన్‌కైనా నీళ్లు ఇస్తారోలేదో చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. అనేక కష్టాలు ఎదురీది కాస్తోకూస్తో సాగుచేసిన వారి పరిస్థితి దయనీయంగా మారిందని వాపోయారు. భూగర్భజలాలుఅడుగంటి బోర్లలో కూడా ఎక్కడా చుక్కనీరుకూడా లేని పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందరికి అన్నం పెట్టే అన్నదాతలు నేడు దీనస్థితిలో ఉన్నారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం చేతగాని తనం అసమర్ధతతో నీటిపారుదల రంగాన్ని నీరుగార్చారని మన్నవ సుబ్బారావు మండిపడ్డారు. సమృద్ధిగా వర్షాలు కురిసినా, నీటినిల్వను సక్రమంగా చేయకపోవడం వల్లనే గ్రామీణ ప్రాంతాలలో మాగాణి భూములన్నీ ఎడారిగా మారిపోయాయని వ్యాఖ్యానించారు. పంటపొలాల పరిశీలనలో నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తేళ్లసుబ్బారావు, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి జగదీష్‌బాబు, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు అంబటి సోంబాబు, యడ్లపాడు మండల టిడిపి అధ్యక్షుడు కామినేని సాయిబాబు, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, టిడిపి రాష్ట్ర బీసి నాయకులు మనోహర్, నాదెండ్ల మండల మహిళా అద్యక్షురాలు పాటిబండ్ల భూలక్ష్మి, గ్రామ అధ్యక్షులు నాగోతు అంతయ్య, గ్రామపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యడ్లపల్లి జెడ్పీహెచ్ ఓవరాల్ చాంపియన్

గుంటూరు స్పోర్ట్స్, అక్టోబర్ 11, ప్రభాతవార్త : అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బి.ఆర్.స్టేడియంలో జరిగిన గుంటూరు జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో యడ్లపల్లి జెడ్పిహెచ్‌ఎస్‌కి చెందిన క్రీడాకారులు 80పాయింట్లు సాధించి ఓవరాల్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుపొందారు. మంగళగిరికి చెందిన నిర్మల హైస్కూల్ క్రీడాకారులు రన్నర్సు టైటిల్‌ను కైవశం చేసుకున్నారు. అనంతరం అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా చైర్మన్ గారా శేషయ్య, కార్యదర్శి జివిఎస్ ప్రసాద్ క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ వి.శరత్‌బాబు, రమేష్, కోచ్ నానీ లు పాల్గొన్నారు.

# ఫార్మశీ కళాశాల విస్తృత అభివృద్ధిని సాధించాలి: వీసి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు12, ప్రభాతవార్త: వర్సిటీలోని ఫార్మశీ కళాశాల విస్తృత అభివృద్ధి సాధించాలని ఏఎన్‌యు వీసి ఆచార్య పి.రాజశేఖర్ ఆకాంక్షించారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ విడుదల చేసిన ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో దేశంలోనే 63వ స్థానంలో, రాష్ట్రంలో 3వ స్థానంలో నిలిచి ప్రత్యేకతను సాధించిందన్నారు. గడిచిన 6సంవత్సరాల నుంచి



ర్యాంకులు సాధిస్తూ ఇతర కళాశాలలకు ఆదర్శంగా నిలవడంపై హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్ర ఉన్న విద్యామండలి క్వాలిటీ ఎస్యూరెన్స్ సెల్ విజయవాడలో ఏర్పాటు చేసిన రసస్వద-2023 అనే కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యన్నారాయణ ఏఎన్‌యు రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.ప్రమీళారాణి, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.రవిలను అభినందించి సన్మానించారు. గురువారం వీసి ఆచార్య పి.రాజశేఖర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీళారాణిని అభినందించి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.రవిని సన్మానించారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, నూటా అధ్యక్షులు డాక్టర్ బి.నాగరాజు, పరీక్షల కోఆర్డినేటర్ డాక్టర్ కె.సోమశేఖర్, పాల్గొన్నారు.

# నేటి యువతకు క్రీడల అవసరం ఎంతైనా ఉంది

## --నాసా మాజీ శాస్త్రవేత్త చందు సాంబశివరావు

గుంటూరు స్పోర్ట్స్, అక్టోబర్ 12, ప్రభాతవార్త : నేటి సాంకేతిక యుగంలో క్రీడల అవశ్యకత ఎంతైనా ఉందని మాజీ నాసాశాస్త్రవేత్త, బిజేపి నాయకుడు చందు సాంబశివరావు అన్నారు. స్థానిక బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో గురువారం రాజు మంతెన, రవి నరాలశెట్టి ఓపెన్ 5కే రన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేస్తూ శరీర దారుఢ్యాన్ని, ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందన్నారు. క్రీడాకారులకు ప్రధాని



నరేంద్ర మోదీ ప్రాముఖ్యత ఇస్తున్నారన్నారు. ఇటీవల ఆసియా క్రీడల్లో భారతదేశం ఎక్కువ పతకాలు సాధించి ప్రపంచంలో మన దేశ సత్తా చాటారని తెలిపారు. 5కే రన్ నిర్వాహక కమిటీ అధ్యక్షుడు నరాలశెట్టి రవికుమార్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో అథ్లెటిక్ క్రీడాకారుల కోసం 5కే రన్ ఈ సంవత్సరం ప్రారంభించామన్నారు. తన స్నేహితుడు, ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ అమెరికాలో ప్రపంచ క్రీడాకారులకు తన సేవలను అందిస్తూ 5కే నిర్వహణకు సహాయ సహాకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో 5కే రన్ ప్రతిష్టాత్మకంగా గుంటూరులో నిర్వహిస్తామని, క్రీడాకారులు దీన్ని వినియోగించుకోవాలని కోరారు. అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనడం హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ జి.వెంకటేశ్వరరావు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ పి.జాన్సన్, జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్, 5కే రన్ నిర్వాహకులు నరాలశెట్టి రవికుమార్‌లు మాట్లాడారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని 5కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 5కే రన్ నిర్వాహకులు ప్రముఖ మాజీ నాసా శాస్త్రవేత్త చందు సాంబశివరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథార్టి శిక్షకులు, అథ్లెటిక్ కోచ్‌లు రవికుమార్, శివారెడ్డి, ఎఎన్‌యు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

# తితిదే హుండీ ఆదాయాన్ని తిరుపతి డెవలప్‌మెంట్ కి కేటాయించడాన్ని ఖండిస్తున్నాం..

గుంటూరు క్రైమ్, అక్టోబర్ 12, ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానం హుండీ ఆదాయాన్ని తిరుపతి డెవలప్‌మెంట్ కి కేటాయించడాన్ని బిజేపి ఖండిస్తుందని గుంటూరు తూర్పు నియోజకవర్గ



బిజేపి కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ తెలిపారు. స్వప్రయోజనాల కోసం హుండీ ఆదాయాన్ని కదిలించకూడదు, గుడి చుట్టూ భక్తులు ఎండలో కాళ్ళు కాలిపోతూ నడుస్తున్నారు. వాళ్ళకి సౌకర్యాలు కల్పించాల్సిందిగా బిజేపి తరుపున మేము కోరుతున్నామన్నారు. కొండమీద భక్తులు క్యూలైన్లలో నుంచున్నప్పుడు ఎండకి, గాలికి ఇబ్బంది పడుతున్నారు. వాటికి కూడా మీరు షెల్టర్ వేయవచ్చు, అలాగే అలిపిరి మెట్లు మార్గమును కూడా డెవలప్ చేయవచ్చు అలాగే అనేక సౌకర్యాలను భక్తులకు చేయాల్సింది ఉండగా తిరుమల తిరుపతి దేవస్థానం హుండీ ఆదాయాన్ని వేరే చర్యలకు వాడడాన్ని బిజేపి తరుపున ఖండిస్తున్నామన్నారు. అదే విధంగా తితిదే బోర్డుని కూడా డిమాండ్ చేస్తున్నామన్నారు.

# డాక్టర్ గంగాధర్‌కు స్టాన్‌ఫోర్ట్ యూనివర్సిటీ సైంటిస్ట్ అవార్డు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు12, ప్రభాతవార్త: వర్సిటీ మాథమాటిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.గంగాధర్‌కు ప్రతిష్టాత్మక స్టాన్‌ఫోర్ట్ యూనివర్సిటీ అవార్డును ప్రకటించింది. అమెరికాలోని స్టాన్‌ఫోర్ట్ యూనివర్సిటీ ప్రతీ ఏటా అందించే వరల్డ్ 2పర్సంట్ అత్యంత ప్రభావశీల సైంటిస్ట్ అవార్డుకు గంగాధర్‌ను ఎంపికచేసింది. ఈమేరకు ఆ యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో



ఏఎన్‌యు నుంచి గంగాధర్‌ను ఎంపికచేసినట్లు పేర్కొంది. డాక్టర్ గంగాధర్ ఫ్లూయిడ్ డైనమిక్స్ ఫీల్డ్‌లో చేసిన అనేక పరిశోధనలకు గాను సైంటిస్ట్ అవార్డు లభించింది. ఆయన ఇప్పటి వరకు 28పీహెచ్‌డిలను ప్రచురింపచేశారు. అలాగే 9పుస్తకాలను రాశారు. 100కు పైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఈసందర్భంగా గురువారం వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ గంగాధర్‌ను సన్మానించారు. ఇటువంటి అవార్డులు మరెన్నో సాధించి వర్సిటీ కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపచేయాలని సూచించారు. తనకు అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, తన బాధ్యతలను మరింత పెంచిందన్నారు. మాథమాటిక్స్ రంగంలో విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిరంతరం కృషిచేస్తానన్నారు. నా ఎదుగదలకు సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, నూటా అధ్యక్షులు డాక్టర్ బి.నాగరాజు, నాక్ కోఆర్డినేటర్ ఆచార్య సంధ్యాకోలే, పరీక్షల కోఆర్డినేటర్ డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ గోపీకృష్ణ తదితరులు గంగాధర్‌కు అభినందనలు తెలియజేశారు.

## జానీబాషా మృతి వైకాపాకు తీరనిలోటు: ఆకుల

పొన్నూరు, అక్టోబర్ 12,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సచివాలయ గృహసారథి షేక్ జానీబాషా అకాల మరణం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. 27వ వార్డుకు చెందిన గృహసారథి షేక్ జానీబాషా ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉత్సాహంగా పనిచేసేవారన్నారు.



మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా మాట్లాడుతూ జానీ బాషా తనకు అప్పగించిన పనిని చక్కగా తు.చ తప్పకుండా బాధ్యతతో నిర్వహించేవారన్నారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. జానీ బాషా మృత దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణాధ్యక్షుడు ఎంఏ మహమ్మద్, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము),జెసిఎస్ కన్వీనర్ అమిరినేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కొరత లేదు: మండల వ్యవసాయాధికారి

పొన్నూరు, అక్టోబర్ 12,ప్రభాతవార్త: ప్రస్తుతం మండల, పట్టణ పరిధిలో రైతులకు అవసరమైన ఎరువులను సిద్ధంగా ఉంచామని, ఎరువుల కొరత లేదని మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య అన్నారు మండల, పట్టణ పరిధిలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ప్రస్తుతానికి వరిపైరుకు అవసరమైన యూరియా, పొటాష్ ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువులను ఎవరైనా డీలర్లు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. అదే విధంగా రైతు భరోసా కేంద్రాల్లో కూడా అవసరమైన ఎరువులు పుష్కలంగా ఉన్నాయన్నారు. రైతు సోదరులు ఎవరూ యూరియా, పొటాష్, ఇతర కాంప్లెక్సు ఎరువుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

## విజ్ఞాన్స్‌ను సందర్శించిన అబెట్ అక్రిడిటేషన్ ప్రాసెస్ తనిఖీ బృందం

పొన్నూరు, అక్టోబర్ 12,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీని అబెట్(అక్రిడిటేషన్ బోర్డు ఫర్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ) అక్రిడిటేషన్ ప్రాసెస్ కమిటీ బృందం తనిఖీ నిర్వహించింది. అమెరికా నుంచి వచ్చిన 11మంది సభ్యులతో కూడిన తనిఖీ బృందం యూనివర్సిటీలో మూడు రోజులపాటు తనిఖీ నిర్వహించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వీసి పి.నాగభూషణ్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో అబెట్ అక్రిడిటేషన్‌కు దరఖాస్తు చేసుకొని తనిఖీ పూర్తి చేసుకున్న మొట్ట మొదటి యూనివర్సిటీ విజ్ఞాన్ అని



తెలిపారు. తనిఖీ విజయవంతమై అబెట్ అక్రిడిటేషన్ సాధించినట్లయితే విదేశాలలో ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలు బాగా మెరుగవుతాయన్నారు. వీటితోపాటు విదేశాలలో ఉన్న యూనివర్సిటీలతో విద్యార్థులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్స్, అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు. అబెట్ అక్రిడిటేషన్ ఉన్న యూనివర్సిటీలకు ఎప్పటికప్పుడు సెల్ఫ్ అసెస్‌మెంట్‌తో పాటు కంటిన్యూస్ ఇంప్రూవ్‌మెంట్ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఐక్యూఏసి సిబ్బంది, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ మోపర్తి రవి సేవలు చిరస్మరణీయం

పొన్నూరు, అక్టోబర్ 12,ప్రభాతవార్త: స్వర్గీయ కానిస్టేబుల్ మోపర్తి రవి సేవలు శ్లాఘనీయమని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ అన్నారు. నిడుబ్రోలు మాజీ కౌన్సిలర్ మోపర్తి కమలమ్మ, లాబాను దంపతులును గురువారం ఆయన పరామర్శించారు. మోపర్తి రవి కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ అకాల మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. కానిస్టేబుల్‌గా రవి విధులు నిర్వహిస్తూ అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేవారని చెప్పారు. మోపర్తి కమలమ్మ కౌన్సిలర్‌గా పనిచేసి ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములయ్యారన్నారు.



కమలమ్మ, లాబాను దంపతులను రావి వెంకటరమణ ఓదార్చారు. రవి ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతున్ని ప్రార్ధించారు. అదే విధంగా పట్టణంలోని పలువురు ఇండ్లకు వెళ్ళి ఆయా కుటుంబాలను కూడా పరామర్శించారు. ఈ సందర్భంగా రావి వెంకటరమణ మాట్లాడుతూ తనకు తొమ్మిదేళ్ళుగా పొన్నూరు నియోజకవర్గంతో మంచి సంబంధాలున్నాయన్నారు. వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య, మునిసిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోయిన శివనాగరాజు, తాజా మాజీ పట్టణాధ్యక్షుడు షేక్ తజ్ముల్‌బేగ్, మాజీ పట్టణాధ్యక్షుడు పఠాన్ బాబూఖాన్, మైనార్టీ పట్టణాధ్యక్షుడు మొల్లా కరీమ్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ షఫాయితుల్లా, బీసీ మండలాధ్యక్షుడు దొంతిబోయిన నాగేశ్వరరావు,ఆప్తమిత్ర సేవా సమితి అధ్యక్షుడు నన్నపనేని అంకినీడుచౌదరి, నాయకులు షేక్ సుల్తాన్, షేక్ సంధాని, జంగా రాజేష్, అన్నవరపు కృష్ణచైతన్య, బివిఎస్ కృష్ణ, కె.చంద్ర, బాబావలి, చక్కా హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## జానీబాషాకు నరేంద్ర ఘననివాళి

పొన్నూరు, అక్టోబర్ 12,ప్రభాతవార్త: పట్టణంలోని 29 వార్డుకు చెందిన షేక్ జానీ బాషా(ఖాలు) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మృతుడి ఇంటికి వెళ్ళి పార్ధివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పఠాన్ అహమ్మద్‌ఖాన్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, తదితరులున్నారు.

## అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులు వచ్చేలా చూడాలి

పొన్నూరు, అక్టోబర్ 12,ప్రభాతవార్త: అతి సామాన్యస్థాయి విద్యార్థికి కూడా అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి-2 కె.శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించి అక్కడి ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు.



ప్రతి విద్యార్థికి చదవడం, వ్రాయడం రావాలన్నారు. పరీక్ష పరీక్షకు మార్కుల్లో పెరుగుదల కనిపించే విధంగా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలన్నారు. సబ్జెక్టు వారీగా విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మరీ ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నూరుశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలన్నారు.పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు.

## చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావాలి

పొన్నూరు, అక్టోబర్ 12,ప్రభాతవార్త: టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి నాయకులు గురువారం రాత్రి



సాయినగర్‌లోని శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబునాయుడు మచ్చలేని నాయకుడిలా త్వరగా బయటకి రావాలని, సైకో ప్రభుత్వం పోయి సైకిల్ ప్రభుత్వం రావాలని కోరుతూ స్వామివారికి ప్రత్యేకార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, బాపనపల్లి ప్రభాకర లక్ష్మీప్రసాదరావు, ఆరె వరప్రసాద్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, మాదల వెంకటేశ్వరరావు, చెన్నుపాటి భాస్కర్, మోహన్, కరిముల్లా, దత్తు, హరీష్, ఆశీర్వాదం, వెంకట్రావు హనుమంతుప్రసాద్, బీరయ్య, వేణు, శివమ్మ, వెంకటేష్, వెంకటప్పారావు, మొవ్వా లక్ష్మీ, సుభాషిణి, నాగమంజరి, రత్నకుమారి తదితరులున్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## స.హ.చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బాపట్ల,అక్టోబర్12,ప్రభాతవార్త : సమాచార హక్కు చాట్టాన్ని సద్వినియోగ ం చేసుకుని ప్రజలు అధికార యంత్రాంగం జావాబుదారి తనాన్ని రాబట్టాలని రాష్ట్ర సమాచార కమీషనర్ పి.శామ్యూల్ జోనాథన్ తెలిపారు.



స్థానిక వ్యవసాయ కళాశాల్లో గురువారం సహాచట్టం అవిర్భావం సందర్భంగా ఫోరంఫర్ బెటర్ అద్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహాచట ్టం ద్వారా పాలనలో పారదర్శకత సిద్దిస్తుందన్నారు. సహాచట ్టం సామాన్యుడిని సాధికారిక చేసు ్తందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోని రికార్డులను పరిశీలించే అదికారం కూడా ప్రజలకు ఉందన్నారు.ఫోరంఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు మాట్లాడుతూ సహాచట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను తిప్పి కొట్టాలన్నారు.ఈ చట్ ్టం అటకెక్కకుండా పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ఎడి కోటేశ్వరరావు,అధ్యాపకులు లాల్ ఆహ్ మ్మద్,బాలాజి రెడ్డి,డేవిడ్ రాజు,రాజారావు, చిత్రకారుడు జివి,ప్రసన్నాంజనేయులు,అర్జున్,గురజాల శ్రీనివాసరావు,శేఖర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు అందక ఎండిపోతున్న పంటలు

బాపట్లరూరల్,అక్టోబర్ 12,ప్రభాతవార్త : వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా సాగునీరు అందక నియోజకవర్గ వ్యాప్తంగా పంట పోలాలు ఎండిపోతున్నాయని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు.



మండల పరిదిలోని మురుగొండపాడు గ్రామంలో బుధవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి పంట పోలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నుముక వంటి రైతు నేడు వైసిపి ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బ ందులకు గురవుతున్నారన్నారు. సకాలంలో సాగునీరు లేక పంటపోలాలు ఎండిపోతున్నాయన్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు సాగునీరు లేక ఎండిపోతున్న పోలాలను చూసి అవేదన చెందుతున్నారన్నారు. ఇప్పటికే వరి నారు మడులు నీరు అందక ఎండిపోతున్నాయన్నారు. నారు మడులు వేసి 45 రోజులు దాటినా సాగునీరు అందక పోవడంతో పంట భూమి బీటలు వారుతుందన్నారు. ఎండిపోయిన పోలాల్లో కలుపు రావడంతో ఎకరానికి 50 మంది కూలీలలను ఏర్పాటు చేయాల్సినపరిస్థితి ఏర్పడిందన్నారు. టిడిపి పాలనలో రాష్ట్రంలోని రైతులందరికి సాగునీరు సకాలంలో అందించేవారన్నారు. మురుగు కాలువల మరమత్తులు ఎప్పటికప్పుడు చేసి రైతులకు నీరు అందిచే వారన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బ ంది రాకూడదనే ఉద్ధేశ్యంతో చంద్రబాబు పట్టి సీమ ద్వారా రైతులకు సాగునీరు అందించే వారన్నారు. ఇరిగేషన్‌శాఖ,బాపట్ల శాసన సభ్యులు నిర్లక్ష్యం వీడి సమస్యల తీవ్రతను గుర్తించి నియోజకవర్గంలోని రైతులందరికి సాగునీరు అందించి అదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష

రేపల్లె, అక్టోబర్ 12, ప్రభాతవార్త : ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని తహశీల్దారు శ్రీచరణ్ అన్నారు.



గురువారం మండలంలోని కారుమూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 227 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్య సురక్ష ద్వారా వైద్యపరీక్షలు నిర్వహిస్తుందని చెప్పారు. అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేసేందుకు కార్పొరేట్ వైద ్యశాలకు రిఫర్ చేయటం జరుగుతుందన్నారు. దీర్ఘకాలిక వ్యాదిగ్రస్తులకు కూడా మందులను అందించటం జరుగుతుందని ఆయన తెలియచేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు. పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఒపిఆర్‌డి మల్లిఖార్జునరావు, ఆర్.ఐ రాంబాబు, విశేశ్వరం, మూళ్ళగుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల డాక్టర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యత లేని పౌష్టికాహారం: సిఎం బొమ్మతో పంపిణీ అమానుషం...

తెనాలి, అక్టోబరు 12, ప్రభాత వార్త : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పసిపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందించే పౌష్టికాహారమైన పాలు కల్తీవి సరఫరా చేయడం గమనిస్తే పేద ప్రజల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి ఏపాటి చిత్తశుద్ధి ఉందో వ్యక్తమవుతుందనిజగనన్న పాలనలో చచ్చిన పాములు పౌష్టికాహార పథకం కూడా అమలవుతుందని తెలుగు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొల్లిపర మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల పంపిణీ చేసే పాలప్యాకెట్లు మూడు రోజులు నిల్వ ఉంటేనే పాలు చెడిపోయి ప్యాకెట్లు ఉబ్బిన పరిస్థితిని ప్రజలు గమనించారని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పసిపిల్లలకు



ఇచ్చే పాల ప్యాకెట్ల విషయంలో జగన్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో ఈ విషయం ద్వారా తేటతెల్లమవుతుందని తెలుగు మహిళ పరుచూరి రయ్య ఆరోపించారు. జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వం జగన్‌ది అయితే ఆయన ఇచ్చే ఆహారం వల్ల ప్రజలకు హాని కలుగుతుంటే దీనిపై స్పందించి పాలకులు చేస్తున్న అవకతవకలను ప్రశ్నించి పేదల పట్ల నిలిచేది తెలుగుదేశం అని గుర్తించాలన్నారు. నియోజకవర్గ పార్టీ అంగన్‌వాడీ అధ్యక్షురాలు కొండా రమాదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్కూల్ పిల్లలకు మేనమానని ప్రచారం చేసుకుంటున్నావు ఆ పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యతా ప్రమాణాల గురించి పట్టించుకోరా అంటూ ప్రశ్నించారు. వీలైతే ప్రజలకు మంచి చేయండి ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడకండి అంటూ పాలకుల తీరును దుయ్యబట్టారు. జగన్మోహనరెడ్డి దృష్టి అంతా చంద్రబాబు, లోకేష్‌ని ఆ కుటుంబ సభ్యులను ఎలా ఇబ్బందులకు గురి చేయాలి తద్వారా తెలుగుదేశం శ్రేణులను ఎలా బలహీనం చేయాలని అనే దానిపైనే దృష్టి అంతా ఉందని ఆరోపించారు. ఈ మీడియా సమావేశంలో పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు దేవినేని రమాదేవి, కౌన్సిలర్లు బోయపాటి అరుణ, దివి అనిత, దేవినేని వెంకట రమణ, సుధామాధవి, ఆరే మీనా, పద్మజ, కామేశ్వరి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ ఉత్తీర్ణులకు సర్టిఫికెట్లు ప్రదానం

తెనాలి, అక్టోబరు 12, ప్రభాత వార్త : ప్రభుత్వ ఐటిఐ నందు శిక్షణ పొంది కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సోమవారం ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్నాతకోత్సవ కార్యక్రమంలో సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. భారత ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబడిన కౌశల్ దీక్షన్ సమూర అనే కార్యక్రమం ద్వారా సర్టిఫికెట్ల పంపిణీ ప్రధాన కార్యక్రమం ఘనంగా జరిగింది.




ఈ కార్యక్రమంలో జగ్గడిగుంటపాలెం గ్రామ సర్పంచ్ కుంభం బాలాజీ ముఖ్య అతిధిగా పాల్గొని కోర్సులు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఆఫీసర్స్ ఎం.రామారావు, సి.హెచ్.లక్ష్మణ్, ఆఫీస్ సూపరింటెండెంట్ కె.శ్యామ్‌సుందర్, ఆఫీసు సిబ్బంది పాల్గొనగా కళాశాల ప్రిన్సిపల్ రావిచిన వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## తెనాలి నియోజకవర్గంలో 10వేలకుపైగా దొంగ ఓట్లు చేర్చారు

### సబ్ కలెక్టర్‌కు మాజీ మంత్రి ఆలపాటి ఫిర్యాదు

తెనాలి, అక్టోబరు 12, ప్రభాత వార్త : రాష్ట్రంలోని జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ వారిని ఇబ్బందులకు గురి చేస్తూ అదే సమయంలో క్షేత్రస్థాయిలో ప్రతిపక్షాల నిఘా లేని సమయంలో దొంగ ఓట్ల చేరికకు



తెగబడుతూ ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఇందుకు తగ్గ ఆధారాలు తమ వద్ద ఉన్నాయని అదే విషయాన్ని సబ్ కలెక్టర్‌కు వివరించడం జరిగిందన్నారు. తెనాలి నియోజకవర్గ ఓటర్ల జాబితా అవకతవకలపై గురువారం మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, తెలుగుదేశం శ్రేణులతో కలసి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మకు వినతిపత్రం అందజేశారు. పట్టణంలో అనేక చోట్ల దొంగ ఓట్లు చేరిక ఏ విధంగా జరిగిందో సబ్ కలెక్టర్‌కు వివరించారు. ఒకే ఇంట్లో ఒక కుటుంబం కాపురం ఉంటే ఆ కుటుంబంతో పాటు మరో 20నుండి 30ఓట్లు దొంగ ఓట్లు చేరిక జరిగిందని, ఓటర్ల జాబితా ఆధారంగా చూపించారు. ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలు సవరించే విదంగా ఎన్నికల కమీషన్‌కు నివేదిక పంపించాలంటూ సబ్ కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ స్పందిస్తూ వార్డుల వారీగా పోలింగ్ బూత్‌ల బిఎల్‌ఓలను పిలిపించి విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మాజీ మంత్రి ఆలపాటి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర పాలకుల తీరు సందట్లో సడేమియా అన్న తీరుగా ఉందని, ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ అక్రమ కేసులు వరుసగా ఒకదాని తరువాత ఒకటి బనాయించడం ప్రతిపక్షం తన నిజాయితీని నిరూపించుకునే పనిలో ఉంటే అధికార పక్షం నాయకులు మాత్రం క్షేత్రస్థాయిలో ప్రశ్నించే వారు లేరన్న దీమాతో ముఖ్యంగా తెనాలి నియోజకవర్గంలో తెనాలి పట్టణంలో ఓటర్ల జాబితాలో అవకతవకలు పెద్ద ఎత్తున జరిగాయిని ఆరోపించారు. నియోజకవర్గంలో 10వేలకు పైగా దొంగ ఓట్లు డబుల్, త్రిబుల్ ఎంట్రీలుగా నమోదు అయ్యాయన్నారు. ఒకే ఇంట్లో 20నుండి 50ఓట్లు నమోదైన విధానం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయాలపై నియోజకవర్గ ఎన్నికల కమీషన్ ప్రనిధిగా సబ్ కలెక్టర్ వ్యవహరిస్తున్నందున సమస్యను ఆమె దృష్టికి తీసుకువెళ్ళినట్లు ఆలపాటి మీడియాకు వివరించారు. అదే విధంగా న్యాయ వ్యవస్థలో ఏళ్ళ తరబడి పెండింగ్‌లో కేసులు ఉండటం, సాక్షాత్తు ముఖ్యమంత్రి నాలుగు సంవత్సరాలుపైగా బైలుపై ఉంటూ రాష్ట్ర పరిపాలన చేయడం గమనిస్తే న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఇందుకు నిదర్శనం జగన్‌రెడ్డి బైలుపై బయట ఉండటమేనన్నారు. ఇంత జరుగుతున్నా న్యాయ వ్యవస్థ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిచ్చే విధంగా ఉందని ప్రజల్లో చర్చ జరుగుతున్నట్లు ఆలపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అన్నాబత్తుని జయలక్ష్మీ, రమ్య, రమాదేవి, ఖుద్దూస్, కుదరవల్లి శ్రీను, చినవెంకటరెడ్డి, వంగాసాంబిరెడ్డి, కేసన కోటేశ్వరరావు, రావి తేజ, అశోక్, కనక రాంబాబు, డి.రమాదేవి తదితర పార్టీలోని వివిధ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## తెనాలి ఛైర్‌పర్సన్ పదవికి సయ్యద్ ఖాలేదా నసీమ్ రాజీనామా

తెనాలి, అక్టోబరు 12, ప్రభాత వార్త : మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా తనకు లభించిన అవకాశం ద్వారా వీలైనంత వరకు ప్రజలకు మెరుగైన సేవలు అందించామని ఇందుకు సహకరించిన పురపాలక సంఘ ఉద్యోగులకు, సిబ్బందికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానంటూ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా తన పదవికి రాజీనామా చేసినట్లు సయ్యద్ ఖాలేదా నసీమ్ ప్రకటించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఖాలేదా నసీమ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల తరువాత ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం 2021సెప్టెంబర్ 18వ తేదిన ఛైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేశానని గడచిన సెప్టెంబర్ 18వ తేదికి రెండున్నర సంవత్సరాలు పూర్తయినందున రాజీనామా చేయాల్సి ఉందని అయితే అక్టోబరులో తమ కుమార్తె వివాహం



ఉన్నందున ఆ పనుల ఒత్తిడిలో కొంత జాప్యం జరిగిందని ఈ విషయంపై ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అనుమతి కూడా తీసుకోవడం జరిగిందన్నారు. అనుకున్న ప్రకారం అక్టోబరు 10వరకు తనకు సమయం ఇచ్చారని, 10వ తేదిన తన పదవీకి రాజీనామా చేసినట్లు రాజీనామా పత్రాన్ని ఖాలేదా నసీమ్ మీడియాకు చూపించారు. ఛైర్‌పర్సన్‌గా పట్టణంలో తాను చేపట్టిన పనులను మీడియాకు వివరించారు. గత ప్రభుత్వం వీధి కుక్కల కుటుంబ నియంత్రణ అంశాన్ని మధ్యలో వదిలేస్తే, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.10లక్షలు ఖర్చు చేసి ఆ యూనిట్‌ను సమర్ధవంతంగా నిర్వహించామన్నారు. అదే విధంగా పట్టణంలోని కొన్ని వార్డుల్లో త్రాగునీటి సమస్య పరిష్కార నిమిత్తం ప్రస్తుతం కబేళా ఉన్న ప్రాంతంలో వాటర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదం కూడా తీసుకురావడం జరిగిందన్నారు. ఇంత వరకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఖాలేదా నసీమ్ వెల్లడించారు. కాగా ఒప్పందంలో భాగంగా 8వ వార్డు కౌన్సిలర్ తాడిబోయిన రాధికకు ఛైర్‌పర్సన్‌గా తదుపరి అవకాశం లభించనుంది. ఇందు కోసం త్వరలోనే మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది.

## పవర్ స్ప్రేయర్లతో అంగలకుదురు రిలే దీక్షలో వినూత్న ప్రదర్శన

తెనాలి, అక్టోబరు 12, ప్రభాత వార్త : మండలంలోని అంగలకుదురు గ్రామంలో బాబుకోసం మేము సైతం రిలే నిరాహార దీక్షలు ఓ నిర్ధిష్టమైన కార్యచరణతో వినూత్న రీతిలో కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం రిలే దీక్షలో మహిళా నేతలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా వినూత్న ప్రదర్శన చేపట్టారు.



దీక్షలో రైతులు రైతువారీగా ఉపయోగించే పురుగు మందుల పవర్ స్ప్రేర్స్ తగిలించుకుని నిరసన తెలియజేశారు. ఈ దీక్షకు అమరావతి జెఎసి కన్వీనర్ కొలికపూడి శ్రీనివాసరావు తమ మద్దతు తెలియజేస్తూ దీక్షలో ఉన్న వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్ళి చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టిన విధానాన్ని, అమరావతి రాజధాని ఏవిధంగా చంద్రబాబు అభివృద్ధి చేశారు, జగన్మోహనరెడ్డి వచ్చాక అమరావతి రాజధానిని ఎలా నాశనం చేస్తున్నారు అనే విషయాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ మహిళలు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షులు కనగాల శ్రీనివాసరావు, కనగాల హరి, వెలగా ఆదినారాయణ, ప్రత్తిపాటి అశోక్, వెలగపూడి సత్యనారాయణ, సర్పంచ్ ఊసరపు రాజ్యలక్ష్మీ,మాజీ సర్పంచ్ నలుకుర్తి విజయ, ఉరిటి శ్రీను, కొరివి శివ, కొత్తపల్లి శ్రీనివాసరావు, తిరుమలేసు, చక్రధర్, గోగినేని వెంకటేశ్వరరావు, యలవర్తి శివకృష్ణ, తాళ్ళూరి శివప్రసాద్, కనగాల హరి, కరణం వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిపి సూర్యదేవర వెంకట్రావు, పలువురు మహిళలు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వలంటీర్లు విధి నిర్వహణలో వారధిలా పని చేయాలి

తెనాలి, అక్టోబరు 11, ప్రభాత వార్త : వాలంటీర్లుగా అర్హత సాధించిన వారు తమ విధి నిర్వహణలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తూ ప్రభుత్వం అందించే సంక్షేమ పధకాలను ప్రజలకు చేరువ చేయడంలో చిత్తశుద్ధితో పని చేయాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. పురపాలక



సంఘ పరిధిలో 40వార్డుల్లో గల 47సచివాలయాల్లో 25వ వార్డు వాలంటీర్ల వెయికెన్సీ పోస్టుల కోసం సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేసిన వాలంటీర్లకు గురువారం మున్సిపల్ కార్యాయలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ పాల్గొని నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ వార్డు స్దాయిలో గల సచివాలయాల పరిధిలో పని చేసే వాలంటీర్లు ప్రజలకు, ప్రభుత్వ పదకాల గురించి ఎప్పటికప్పుడు తెలియజేస్తూ సంక్షేమ పథకాలను వారికి చేరువ చేయాలన్నారు. ఆ దిశగా వార్డు వాలంటీర్లు అనేక ప్రాంతాల్లో మెరుగైన సేవలను అందిస్తున్నారని వారిని స్పూర్తిగా తీసుకుని కొత్తగా నియామ ఉత్తర్వులు పొందిన వారు తమ సేవలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, ఔట్‌సోర్సింగ్ పిహెచ్ నాన్ పిహెచ్ వర్కర్లుగా నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు సహజ మరణం సంభవించినా పిహెచ్ వర్కర్లరకు ఎక్స్‌గ్రేషియా క్రింద నగుదును అందజేసే కార్యక్రమాన్ని ఇదే సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## బాలికలు చదవుకుని ఉన్నతశిఖరాలకు చేరుకోవాలి



చిలకలూరిపేట, అక్టోబర్12, ప్రభాతవార్త: బాలికలు ఉన్నత చదువులు చదువుకొని మహోన్నత స్థానాలను అందుకోవాలని రోటరి డైరక్టర్ తోటకూర వేంకటనారాయణ అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని మురికిపూడి గ్రామంలో గల శారదాంబ జిల్లాపరిషత్ హైస్కూల్‌లో రోటరిక్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభలలో మహిళలకు ప్రాధాన్యత చట్టాన్ని వినియోగించుకొని విద్యార్థినీలు రాజకీయాలలో ప్రవేశించి ఉన్నత విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రోటరిక్లబ్ అధ్యక్షుడు కాపు వెంకట్రావు మాట్లాడుతూ ఆడపిల్లల మీద జరుగుతున్న అకృత్యాలను అడ్డుకోవలసిన భాధ్యత సమాజానికి ఉందన్నారు. ఆడపిల్లల అక్రమ రవాణాను అరికట్టవలసిన భాధ్యత పోలీసులకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలోక్లబ్ డైరక్టర్ మహమ్మద్ యూసఫ్ ఆలీ, కొల్లా శివప్రసాద్, ముక్తార్ అహ్మద్, ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## వైకాపా నేత వెంకటేశ్వర్లుకు ఘననివాళి

నాదెండ్ల, అక్టోబర్12, ప్రభాతవార్త: మండలంలోని సంకురాత్రిపాడు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు కొసనా వెంకటేశ్వర్లు బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న



శాసనమండలి సభ్యులు, కృష్ణ, గుంటూరు, ఎన్టిఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ గురువారం ఆ గ్రామానికి వెళ్లి వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష..లో చైర్మన్, కమీషనర్

చిలకలూరిపేట, అక్టోబర్12, ప్రభాతవార్త: పట్టణంలోని సుబ్బయ్యతోటలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రంనందు గురువారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, కౌన్సిలర్ యూసుఫ్ఆలీ, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, విడదల కమలేంద్ర, కందుల శ్రీకాంత్, ఆలపాటి వెంకట్రావు, నాగిశెట్టి భాగ్యలక్ష్మి, నాయుడు శివపార్వతి, తోట బ్రహ్మస్వాములు, విడదల శ్రీనివాసరావు, కుప్పాల శంకర్, వంశీ, పొత్తూరి వాణి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌కు ఎంపికైన విద్యార్థులకు అభినందన

చిలకలూరిపేట, అక్టోబర్12, ప్రభాతవార్త: మండలంలోని మద్దికామయ్య జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ కు ఎన్నికయినట్లు ప్రధానోపాధ్యాయుడు వై హనుమంతురావు తెలిపారు. రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు సిహెచ్ డేవిడ్, షూట్‌బాల్ పోటీలకు యం ప్రశాంత్, నెట్‌బాల్ పోటీలకు షేక్ నౌశిక్, పఠాన్ అల్తాఫ్, మరియు తన్నీరు సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. కాగా వీరిని బుధవారం హైస్కూల్ జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పఠాన్ ఖాదర్‌మస్తాన్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఎర్రం వెంకటసుబ్బయ్య, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, 16వ వార్డు కౌన్సిలర్ షేక్ మస్తాన్, పాఠశాల పూర్వవిద్యార్థి సంఘనాయకులు గద్దె హరిబాబు, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీలు, మరియు విద్యార్థులు అభినందించారు.

## మిట్టపల్లికి అటానమస్ స్టేటస్

యడ్లపాడు, అక్టోబర్ 12, ప్రభతవార్త : తుమ్మలపాలెం గ్రామ సమీపంలోని మిట్టపల్లి కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ స్టేటస్ పొందటం జరిగిందని కళాశాల సెక్రటరీ ఎమ్‌బివి సత్యనరాయణ తెలిపారు. ఈ సందర్భంగా అయన



వివరిస్తూ జెఎన్‌టియు కాకినాడ యూనివర్సిటీలో జరిగిన అభినందన సభలో జెఎన్‌టియు కాకినాడ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జివిఅర్ ప్రసాద రాజు అధికారిక పత్రాన్ని ప్రధానంచేయటం జరిగిందని, అయన తన మాటల్లో నైపుణ్యం మరియు సామాజిక విలువలు ప్రధానంశాలుగా పెట్టుకొని విద్యను అందిస్తున్న కళాశాల మిట్టపల్లి ఇంజనీరింగ్ కళాశాల అని చెప్పటంలో ఎలాంటి అతిశయోక్తి లేదని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలకు అటానమస్ స్టేటస్ ప్రదానం చేయటం అభినందనీయం అని అన్నారు. జెఎన్‌టియు కాకినాడ యూనివర్సిటీ శాశ్వత అనుబంధంతో పాటుగా, అ ంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రశంసాపత్రంతో పాటుగా భారత ప్రభుత్వంచేత ఎన్‌బిఎ మరియు ఎన్ఎఎసి ఎప్లస్ స్టేటస్‌ను సొంతం చేసుకొని వీటితోపాటునా అటానమస్ స్టేటస్ పొందటం అభినందనీయం అని, తద్వారా నాణ్యమైన విద్యను అందించటంలో పురోగతి దిశగా వెళ్ళటానికి ఈ ప్రసంశలు సహాయపడతాయని తెలియజేసారు.

## వైద్య శిబిరాలకు విశేష స్పందన

యడ్లపాడు, అక్టోబర్ 12, ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మాపురం, దింతెనపాడు గ్రామ ప్రజలకు గ్రామ సచివాలయం పరిధిలోని జెడ్పీహైస్కూల్ ప్రాంగణంలో గురువారం జగనన్న అరోగ్య



సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో మొత్తం 490మంది రోగులు వారిపేర్లను నమోదు చేసుకోవటం జరిగిందన్నారు. వీరందరికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరిగిందని వైద్యుడు గోపీనాయక్ తెలిపారు. వివిధ వ్యాధులతో బాదపడుతున్న 22మందిని గుర్తించి అరోగ్యశ్రీ స్పెషలిస్టు అస్పత్రులకు సిఫార్సుచేయటం జరిగిందన్నారు. ఇదే శిబిరంలో ప్రత్యేక కౌంటర్ నందు జగనన్న కంటి చూపు కార్యక్రమంలో 218మందికి కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించిమందులు పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుని వివరాలు తెలిస్తే తెలియజేయండి



యడ్లపాడు, అక్టోబర్ 12, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉన్నవ గ్రామానికి చెందిన ముక్తా సుబ్బారావు గత నాలుగు రోజుల నుండి కనిపించటం లేదని వివరాలు తెలిస్తే తెలియజేయాలని కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. వృద్ధుడికి మతి స్ి్థతిమితం సరిగాలేదని, స్థానిక పోలీస్ స్టేషన్‌లో వృద్ధుకి సంబంధించిన వివరాలతో ఫిర్యాదుచేయటం జరిగిందని తెలిపారు. వివరాలు తెలిసిన వారు సెల్ నంబర్ 96665525566, 9949522676 తెలపాటని కోరుతున్నారు.

## లారీ ఢీకొని మరో లారీ డ్రైవర్ మృతి



యడ్లపాడు, అక్టోబర్ 12, ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ సమీపంలోని చర్చి వద్ద జరిగిన ప్రమాదంలో లారీ డ్రైవర్ కోమటి కృష్టారావు మృతి చెందిన సంఘన చోటుచేసు కుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కృష్ణా జిల్లా, కొవ్వూరు సమీపంలోని ఐపంగిడి గ్రామానికి చెందిన కోమటి కృష్ణారావు ఐపంగిడి గ్రామం నుండి పోగాకు చెక్కలు వేసుకొని చిలకలూరిపేట సమీపంలోని కోండ్రుపాడు గ్రామానికి వెళ్ళవలసి ఉంది. అయితే సంబంధిత కృష్టారావు లారీ అపి అడ్రస్సు స్థానికుల నుండి తెల్సుకుంటున్న సమయంలో బుధవారం రాత్రి వెనుక నుండి వచ్చిన లారీ ఢీకొనటంతో లారీ ముందు ఉన్న కృష్ణారావు లారీ తగలంతో అక్కడికక్కడే మృతి చెందగా అక్కడే ఉన్న గ్రామనికిచెందిన మరొకరికి తీవ్రగాయాలు అయ్యాయని తెలిపారు. లారీ డ్రైవర్ కుమారుడు కోమటి నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు అదారంగా కేసు నమోదుచేసి దర్యాప్తు నిర్వహించుతున్నామని తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన కుటుంబానికి ఆర్థికసాయం



బొల్లావల్లి, అక్టోబర్12, ప్రభాతవార్త: మూగచింతలపాలెం గ్రామానికి చెందిన పోక వెంకట్రావు ఎస్వీ ఛారిటి ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలోని బీసీ కాలనీలో అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన ఈపూరి కోటేశ్వరరావు కుటుంబానికి రూ. 4వేలు, 25 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ఛారిటి సభ్యులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రుల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ....



వినుకొండ, అక్టోబర్12, ప్రభాతవార్త: పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఈ నెల 15వ తేది నుంచి 24వ తేది వరకు దేవీ శరన్నవరాత్రోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## నాగేశ్వరరావు మాస్టారుకు సేవారత్న పురస్కారం



వినుకొండ, అక్టోబర్12, ప్రభాతవార్త: బెజవాడ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బెజవాడ వెంకట నాగేశ్వరరావు వెంకాయమ్మ దంపతులను సేవారత్న అవార్డుతో జిల్లా కలెక్టర్ శివశంకర్ ఘనంగా సన్మానించారు. స్థానిక జాషువా కళా ప్రాంగణంలో కబడ్డీ పోటీ విజేతలకు నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ ఈ మేరకు ట్రస్ట్ సేవలను గుర్తించి సన్మానించారు.

## వైకాపా పాలనలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు

శావల్యాపురం, అక్టోబర్12, ప్రభాతవార్త: మండలంలోని పొట్లూరు, మతుకుమల్లి గ్రామాల్లో ఇరిడ, బాలవికాస, ఎంపి నిధులతో నిర్మించిన ఆర్ఓ ప్లాంట్లను నర్సరావుపేట ఎంపి లావు శ్రీ



కృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్ శివశంకర్, స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడులు గురువారం ప్రారంభించారు. ఎంపి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఇరిడ, బాలవికాస సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన తాగునీటి ప్లాంట్లను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ సీఎం జగనన్న సహకారంతో వినుకొండ నియోజకవర్గంలో అభివృద్ధి ప్రవాహం కొనసాగుతుందని దీన్ని ఏ దుష్ట శక్తులు ఆపలేవన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెనతోపాటు నియోజకవర్గ స్థాయి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోడరన్ స్టెల్లార్‌లో ఘనంగా ఎరుపురంగు దినోత్సవం

చిలకలూరిపేట, అక్టోబర్12, ప్రభాతవార్త: పట్టణంలోని మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో గురువారం విద్యార్థిని, విద్యార్థులు ఎరుపురంగు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయించే సూర్యుడి ఎరుపు, నుదుట సింధూరం ఎరుపు, భావితరాలకు అండగా నిలుస్తాం, భరతజాతి భవిష్యత్



అవుతాం అంటూ కేరింతలు కొడుతూ ఆనందోత్సాహలతోఎరుపురంగు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల చైర్మన్ చేబ్రోలు మహేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారావివిధరకాల వస్తువుల గురించి ఎంతో ఆసక్తితో చిన్నారులు వాటిగురించి తెలుసుకో గలుగుతారన్నారు. ఒత్తిడితో కాకుండా ఆడుతూపాడుతూ ఎన్నోవిషయాలు తెలుసుకుంటారని మహేష్ తెలిపారు. అనంతరం ఎరుపురంగుకు సంబందించిన పోటీలలో గెలిచిన చిన్నారులకు బహుమతులు అందచేశారు. ప్రిన్సిపల్ దేవులపల్లి ఫణికుమార్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు వేద పాఠశాల విద్యార్థుల ఎంపిక

చిలకలూరిపేట, అక్టోబర్12, ప్రభాతవార్త: పట్టణంలోని వేదపాఠశాలకు చెందిన విద్యార్థులు ఉమ్మడిగుంటూరుజిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14,17,19 విభాగాలలో బాలబాలికలకు హ్యాండ్‌బాల్, నెట్‌బాల్, షూటింగ్‌బాల్, బాస్కెట్‌బాల్, రగ్బీపోటీలలో



పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో రామలక్ష్మణ్, ఆదిత్య, టెన్నీస్‌బాల్ క్రికెట్‌లో సౌమ్య, నెట్‌బాల్‌లో రాము అండర్ 17విభాగంలో అభినయ్, అనిల్, షూటింగ్‌బాల్ పి గాయత్రి, నెట్‌బాల్ ఏసుబాబు, అనిల్ షూటింగ్‌బాల్, అండర్19 విభాగంలో వి బాలవీరేశ్వరరావు, హ్యాండ్బాల్‌లో ఆకాష్, నెట్‌బాల్ రాజేంద్ర, కబడ్డీ అలాగే బాస్కెట్‌బాల్‌కు కె ప్రభాకర్ పోటీలలో ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో పాఠశాల డైరక్టర్ పెర్సిస్వరూప మాట్లాడుతూ క్రీడల మానసిన ఉల్లాసాన్ని, ప్రతిభా సంపత్తిని కల్పిస్తుందని తెలియచేశారు. పాఠశాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి పాల్గొని మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలలో రాణిస్తున్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి వాణి, అపరేషన్ హెడ్ జోసఫ్, ఇన్‌చార్జి టీనా, వ్యాయామ ఉపాధ్యాయులు టి మనోహర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యంపిడిఓ కార్యాలయంలో నాభూమి-నాదేశం



నాదెండ్ల, అక్టోబర్12, ప్రభాతవార్త: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం నాభూమి, నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నాదెండ్ల మండల అభివృద్ధి అధికారి షేక్ జాకీర్‌హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎర్పాటుచేసిన కార్యక్రమంలో యంఈఓ ఆంజేయులు, వార్డు వాలంటీర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై అవగాహన సదస్సు



నాదెండ్ల, అక్టోబర్12, ప్రభాతవార్త: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం 2024-25 కాలానికి మండలంలో జరగవలసిన ఉపాధిహామీ పధకం పనుల నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాదెండ్ల ఎంపిపి తలతోటి రాణి పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న యంపిడిఓ షేక్ జాకీర్ హుస్సేన్ ఉపాధి హామీ పనుల గురించి సిబ్బందితో చర్చించారు. యంఈఓ ఆంజనేయులు, ఈఓపిఆర్‌డి, మండల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దృష్టి దినోత్సవం



నరసరావుపేట, అక్టోబరు 12 ప్రభాతవార్త : ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని గురువారం మ్యాక్స్‌విజన్ డాక్టర్ రామలింగారెడ్డి సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏవివి రామలింగారెడ్డి, డాక్టర్ చెంచిరెడ్డి, డాక్టర్ ఎ.శాంతిశ్రీ, డాక్టర్ షాలిని, డాక్టర్ కె.ప్రకృతిలు కంటి చూపుకు సంబంధించి అవగాహన కల్పించారు. ప్రతి ఏడాది అక్టోబర్ నెల రెండవ గురువారం ప్రపంచ అంథత్వ నివారణ సంస్థ మీ కళ్ళను ప్రేమించండి అనే నినాదాన్ని ప్రకటించారని తెలిపారు. దృష్టి సమస్యలు, చిన్న పిల్లల్లో వచ్చే కంటికి సంబంధించిన ఇబ్బందుల గురించి తెలిపారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. దేశంలో చిన్నపిల్లల్లో సుమారు 40-50 శాతం పైబడి దృష్టి లోపంతో బాధ పడుతున్నట్లు తెలిపారు. దృష్టి లోప నివారణకు పలు సూచనలు చేశారు. షుగర్, నీటికాసులు ఉన్నవారు తమ దృష్టిని ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. సెల్‌ఫోన్ తక్కువగా వాడాలన్నారు. ఆకుకూరలు, క్యారెట్, కోడిగుడ్లు, పాలు, చేపలు పోషకాహారం తీసుకోవాలన్నారు. సూర్యరశ్మిలో ప్రతి రోజూ ఉండేలా చూడాలన్నారు. ఫాస్ట్‌ఫుడ్, ఐస్‌క్రీమ్స్ తినవద్దని డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ చెంచిరెడ్డి, డాక్టర్ శాంతిశ్రీలు సూచించారు.

## ఇత్తెహాదుల్ ఉల్‌మా వ అయిమ్మా కమిటీ సమావేశం

నరసరావుపేట, అక్టోబరు 12 ప్రభాతవార్త : ఇత్తెహాదుల్ ఉల్‌మా వ అయిమ్మా కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. నవంబర్ 11వతేదీ శనివారం నరసరావుపేట పట్టణ, పరిసర ప్రాంతాల్లో ముస్లిం సోదరుల అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి యువత నడుచుకోవాల్సిన మార్గాన్ని తెలియజేస్తామన్నారు. అదే విధంగా ఓటర్‌లిస్టులు, ఓట్లు లేని వారికి ఓట్లు చేర్పించడం జరుగుతుందన్నారు. రాజకీయ చైతన్యాన్ని బోధిస్తామన్నారు. ఈ సభలో తమిళనాడుకు చెందిన మత పెద్దలు సబిల్‌సాహెబ్ పాల్గొంటారని, ప్రత్యేకంగా మహిళలకు కూడా సమావేశం జరుగుతుందని వారు తెలిపారు.

## ఘనంగా టౌన్ చర్చిలో పాస్టర్స్ డే



నరసరావుపేట, అక్టోబరు 12 ప్రభాతవార్త : టౌన్ చర్చిలో ఘనంగా గురువారం బాప్టిస్ట్ చర్చి ప్రెసిడెంట్ పంగులూరి విజయ్‌కుమార్, సెక్రటరీ శ్యామ్, కోశాధికారి ఆనంద్‌బెంజిమెన్ ఆధ్వర్యంలో ఫాస్టర్స్ డే ను నిర్వహించారు. ఫాస్టర్ ఎలీషాను చర్చి అనుబంధ గ్రామాల ఫాస్టర్లు సత్కరించారు. ఈ సందర్భంగా చర్చి ప్రెసిడెంట్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ సంఘంలో పాస్టర్ దేవుని యొక్క వాక్యాన్ని వినిపించుకోవాలన్నారు. అదే విధంగా నడుచుకోవాలన్నారు. శత్రువులను ప్రేమించాలన్నారు. పేదవారి పట్ల క్షమాగుణం కలిగి ఉండాలన్నారు. క్రైస్తవులు పాటించాల్సిన విషయాలను తప్పనిసరిగా తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సువార్త కమిటీ ఛైర్మన్ నవబాబు, చర్చి పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మాచవరంలో జగనన్న ఆరోగ్యసురక్ష



రొంపిచర్ల, అక్టోబరు 12 ప్రభాతవార్త : మండలంలోని మాచవరం ఎంపియుపి స్కూల్‌లో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆరోగ్యసురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరానికి హాజరైనవారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పేదలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే గొప్ప లక్ష్యం, తపనతో సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేనటువంటి ఈ కార్యక్రమం ఏపిలో మాత్రమే జరుగుతుందన్నారు. 15 వేల సచివాలయాల్లో ప్రతి రోజూ ఆరోగ్యసురక్ష కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మాచవరం గ్రామంలో 218 మందికి ఈ శిబిరానికి సంబంధించి టోకెన్లు ఇవ్వడం జరిగిందన్నారు. హాజరైన వారికి ఉచిత వైద్య పరీక్షలు, అవసరమైన వారికి నాణ్యమైనటువంటి ఉచిత మందులు అందించడం జరుగుతుందన్నారు. గ్రామీణ స్థాయిలో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వచ్చి టోకెన్ ఇచ్చి జనరేట్ చేయడం జరుగుతుందన్నారు. ఆ సమయంలో జనరేట్ కాకపోయినా నేరుగా వైద్య శిబిరానికి వచ్చి వైద్యసేవలు పొందవచ్చన్నారు. ఏడు రకాల వైద్య పరీక్షలను నిర్వహిస్తామన్నారు. నలుగురు స్పెషలిస్ట్ డాక్టర్లు శిబిరంలో వారి సిబ్బందితో వైద్యసేవలను అందిస్తారని పేర్కొన్నారు. కంటి డాక్టర్ ప్రతి శిబిరానికి వస్తున్నారని, అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు కూడా పంపిణీ చేస్తారని, ఈ శిబిరాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ కళాశాలలో అమ్రిత్ కలష్ యాత్ర




నరసరావుపేట, అక్టోబరు 12 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు విద్యార్థులు అమ్రిత్ కలష్ యాత్రను గురువారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు తమ సొంత గ్రామాల నుండి బియ్యం, మట్టిని సేకరించి కళాశాలకు తీసుకువచ్చారు. కళాశాల ఆవరణలో విద్యార్థులచే పంచ్‌ప్రాణ్ ప్రతిజ్ఞ చేయించారు. అమ్రిత్ కలష్ యాత్ర ఆవశ్యకత గురించి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్.కరీమ్ మొహిద్దీన్ తెలియజేశారు. డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి శ్రద్ధ తీసుకొని మొక్కలు నాటాలని, వాటిని రక్షించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో బాబుతో మేము సైతం : డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, అక్టోబరు 12 ప్రభాతవార్త : పట్టణంలోని 9వ వార్డులో తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో బాబుతో మేము సైతం అనే



కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలను అడిగి తెలుసు కున్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాలన దారుణంగా ఉందన్నారు. కక్ష్యసాధింపు, అక్రమ కేసులు విషయాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైకాపాను ఇంటికి పంపాలని డాక్టర్ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో డాక్టర్ అరవింద్‌బాబును పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కొట్టా కిరణ్, వాసిరెడ్డి రవి, అల్లంశెట్టి మోహన్‌రావు, కడియం కోటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా - గుంటూరు జిల్లా జట్ల మధ్య టెస్ట్ క్రికెట్ పోటీ

నరసరావుపేట, అక్టోబరు 12 ప్రభాతవార్త : స్థానిక ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్ నందు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్ జిల్లాల 23 సంవత్సరాలలోపు బాలుర మూడు రోజుల టెస్ట్ క్రికెట్ పోటీలు గురువారం జరిగాయి. వివరాలను ఏపి క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావు, గ్రౌండ్ ఇన్‌చార్జి ఎన్.సీతాపతిరావులు తెలియజేశారు. గుంటూరు జిల్లా జట్టుకు 19 పరుగుల మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. రెండు వికెట్ల నష్టానికి 101 పరుగులతో రెండవ రోజు బ్యాటింగ్ చేసిన కృష్ణా జిల్లా జట్టు 261 పరుగులు చేశారు. ఆ జట్టులో చంటి 101 పరుగులు సాధించారు. అనంతరం గుంటూరు జిల్లా జట్టు ఆట ముగిసే సమయానికి ఆరు వికెట్లు కోల్పోయి వంద పరుగులు చేశారు. ఆ జట్టులోని సూర్యవంశీ 48 పరుగులు చేశారు. శుక్రవారం మూడవ రోజు ఆట కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## ఎన్ఇసి కళాశాలలో సమాచార హక్కు చట్టంపై అవగాహన



నరసరావుపేట, అక్టోబరు 12 ప్రభాతవార్త : నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో సమాచార హక్కు చట్టంపై నరసరావుపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు షేక్.సలీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు సలీంతో పాటు ఆరోగ్యం చౌదరి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వశాఖలు తమ పరిధిలో ఉన్న సమాచారాన్ని ఖచ్చితంగా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వంలో పారదర్శకత ఉండేందుకు సమాచారహక్కు చట్టం ఉపయోగపడుతుందని న్యాయవాదులు సలీం, ఆరోగ్యంచౌదరిలు తెలియజేశారు.

# మంగళగిరి శివాలయంలో అపచారం!

## --శివలింగంపై బక్కెట్ బోర్లించిన వైనం

మంగళగిరి, అక్టోబర్ 12, ప్రభాతవార్త : మంగళగిరి పట్టణంలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో అభివృద్ధి పనుల నిమిత్తం ఆలయంలో మరమ్మత్తులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం దేవాలయంలోని బ్రహ్మసూత్ర విశిష్టత కలిగి శివలింగాన్ని ప్లాస్టిక్ బకె ట్టతో కప్పి పెట్టడం వివాదాస్పదంగా మారింది. ఫోటోలో సోషల్ మీడియాలోనికి ఎక్కడంతో స్పందించిన అధికారులు వెంటనే బక్కెట్‌ను తొలగించి గుడ్డతో శివలింగాన్ని కప్పిఉంచారు.



**--శివుని విగ్రహంపై రజన పడకుండానే డబ్బా పెట్టారు..--శివాలయం వివాదంపై అర్చకుని వివరణ**

మంగళగిరి పట్టణంలో వేంచేసియున్న శ్రీగంగాభ్రహరాంబ సమేత మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం (శివాలయం)లో దాతల సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న సంగతి విధితమే...ఈ క్రమంలో లోపల పనులు చేస్తున్న సిబ్బంది గ్రానైట్‌రాయి కటింగ్ చేసే సమయంలో వచ్చే రజన వలన స్వామివిగ్రహం దెబ్బతింటుందనే ఉద్దేశ్యంతో అక్కడున్న ప్లాస్టిక్ డబ్బాను శివలింగానికి అడ్డంగా పెట్టారు. ఈ అంశాన్ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రహస్యంగా సెల్‌ఫోన్‌లో ఫోటోలు తీసీ సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. ఇది గమనించిన అర్చకులు మహేష్‌శర్మ వెంటనే ఆలయంలోనికి వెళ్ళి శివలింగంపై ఉంచిన డబ్బాను తీసివేసి సంప్రోక్షణ చేసినట్లు ఆలయ అర్చకులు తెలిదేవరపల్లి మహేష్‌కుమార్ శర్మ తెలిపారు. ఆలయాధికారులను, ఈవోను తక్షణమే సస్పెండ్ చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. శివాలయంలో అపచారానికి అన్యమతస్తుల హస్తముందేమో విచారణ చేసి శిక్షించాలని దేవస్థానాధికారులను కోరినట్లు జగ్గారపు శ్రీనివాసరావు తెలిపారు.

# నందివెలుగులో సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీ

తెనాలి, అక్టోబరు 12, ప్రభాత వార్త : మండలంలోని నందివెలుగు గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పైలెట్ ప్రాజెక్టు పాఠశాలల ద్వారా మట్టినమూనాల పరీక్షల్లో బాగంగా గురువారం నందివెలుగు గ్రామంలోని సచివాలయ ప్రాంగణంలో సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీ, రైతుల అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.



ఈ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా గతంలో తెనాలి కేంద్రీయ విద్యాలయ విద్యార్థినీ, విద్యార్థులు గుడివాడ, నందివెలుగు గ్రామాల్లోని రైతుల పొలాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులతో కలసి 52మట్టి నమూనాలు యాప్ ద్వారా సేకరించారు. సాయిల్ టెస్టింగ్ కిట్ ద్వారా విద్యార్థులే స్వయంగా మట్టి నమూనాలను ఈ సమావేశంలో విశ్లేషించారు. రైతు అవగాహన సదస్సు ద్వారా రైతులను నేరుగా కలుసుకుని వారికి తాము తయారు చేసిన నమూనా ఫలితాలను అధికారులతో కలసి అందజేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులకు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తాము నేర్చుకున్న విషయాలను రైతులతో పంచుకున్నారు. ఈ క్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త గంగాదేవి సాయిల్ హెల్త్ కార్డులను రైతులు ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ విజయలక్ష్మీ, జెడి పద్మజ, సాయిల్ కంట్రోలర్ రత్నమంజుల, ఆత్మ ఉప వ్యవసాయ సంచాలకులు టి.రామాంజనేయులు, కేంద్రీయ విద్యాలయం టీచర్లు రాజేంద్రప్రసాద్, రామిరెడ్డి, భవిష్య, ప్రేమ్‌సాగర్, ఎట ఝూన్సీవాణిరెడ్డి, రాజవంశీ, సౌజన్య, నందివెలుగు గ్రామ సర్పంచ్ దూళిపాళ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి: ఎమ్మెల్యే పీఆర్కే



మాచర్ల, అక్టోబర్ 12 ప్రభాతవార్తః పట్టణ ప్రజల తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. పట్టణ పురపాలక సంఘం పంపుహౌస్‌లో బుధవారం మరమ్మతులకు గురైన వ్యాక్యుమ్ మోటారు స్థానంలో గురు వారం నూతన మోటారును ఏర్పాటు చేశారు. విజయవాడ నుంచి తీసుకొచ్చిన ఈ నూతన మోటారు పనులను ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి సరఫరాలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే పీఆర్కే వెంట మున్సిపల్ కమిషనర్ రమణబాబు ఉన్నారు.

# వరికపూడిశెలతోనే సాగునీటి సమస్యల పరిష్కారం: డాక్టర్ రామచంద్రారెడ్డి



మాచర్ల, అక్టోబర్ 12 ప్రభాతవార్తః వరికపూడిశెల నిర్మాణంతోనే రైతుల సాగునీటి సమస్యలు తీరుతాయని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆయన వెల్దుర్తి మండలంలోని కొత్తపుల్లారెడ్డిగూడెం, కండ్లకుంట, గుండ్లపాడు గ్రామాల్లో పర్యటించారు. డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సాగునీటికి ఇబ్బంది పడుతూ రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతు న్నారన్నారు. వరికపూడిశెల నిర్మాణం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమన్నారు. తమ పార్టీకి ఒక్క ఛాన్స్ ఇస్తే వరికపూడిశెల ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని చేసి రైతులకు అంకితమిస్తామన్నారు. బీసీ సెల్ నేత వంగపాటి నాగరాజు, పెనపాటి రమేష్, గజ్జల చెన్నకేశవ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

మాచర్ల, అక్టోబర్ 12 ప్రభాతవార్తః జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం అందుతుందని వైసీపీ నియోజకవర్గ నేత బూడిద శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని చింతలతండాలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారన్నారు. వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. గర్భిణీలకు హెల్త్ కిట్‌లు అందించారు. జడ్పీటీసీ మల్లుస్వామి, ఎంపీడీవో సరోజినిదేవి, ఎస్ఐ అనిల్‌కుమార్‌రెడ్డి, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, సర్పంచ్ శ్రీనునాయక్, ఎంపీటీసీ సీతానాయక్, వైద్యులు ప్రవీణ్, ముక్తియర్ జాని, వెస్లీ, ప్రదీప్, సురేష్, ఉప సర్పంచ్ లచ్చునాయక్, హనుమంతునాయక్, సర్పంచ్ జయప్రకాష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రెంటచింతల సర్పంచ్‌గా చౌడమ్మ



మాచర్ల, అక్టోబర్ 12 ప్రభాతవార్తః రెంటచింతల గ్రామ సర్పంచ్‌గా పేర్ల చౌడమ్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు గురువారం రాత్రి ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు హాజరయ్యారు. వీరిని వైసీపీ నేతలు గుర్రాలను ఎక్కించి కోలాహలంగా ప్రమాణ స్వీకారానికి తోడ్కొని వెళ్లారు. అనంతరం పిన్నెల్లి సోదరుల సమక్షంలో చౌడమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే పీఆర్కే కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందించడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి

సత్తెనపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త : రోటరీక్లబ్ ఆఫ్ సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో మాదలలోని మహాత్మా జ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాల నందు అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ మిరియాల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలన్నారు. విద్యలో బాగా రాణించి కన్న తల్లిదండ్రులకు, పాఠశాలకు, అదే విధంగా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన లఘు నాటిక పోటీలు, నృత్య పోటీలు, వేషధారణ పోటీలలో విజేతలైన విద్యార్థినులకు బహుమతులను ప్రధానం చేశారు. పాఠశాల తరపున పట్టణానికి చెందిన బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన గంగారపు వెంకట్రావుని సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జోనల్ ఛైర్మన్ బెల్లంకొండ నాగసాయిప్రసాద్, అధ్యక్షులు మాతంగి సాంబశివరావు, సెక్రటరీ సరికొండ రమాదేవి, ట్రెజరర్ వనమా నాగేశ్వరరావు, షేక్.మహబూబ్ సుభాని, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# నాదెండ్ల మనోహర్‌ను కలిసిన బొర్రా వెంకట అప్పారావు



సత్తెనపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త : జనసేన పార్టీ పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను గురువారం తెనాలిలోని ఆయన స్వగృహంలో సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు మర్యాదపూర్వకంగా కలిశారు. నాదెండ్ల మనోహర్ జనసేన పార్టీలోకి వచ్చి ఐదు సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. 2024లో జరిగే ఎన్నికల్లో తెనాలి నుండి నాదెండ్ల మనోహర్ అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని, అందుకు తమవంతు కృషి చేస్తామని బొర్రా వెంకట అప్పారావు తెలియజేశారు.

# చంద్రబాబు విడుదల కోరుతూ ప్రత్యేక పూజలు

సత్తెనపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త : చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బనగానపల్లె





నియోజకవర్గంలోని నందవరం చౌడేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేయించారు. చంద్రబాబుకు కడిగిన ముత్యం వలే బయటకు రావాలని అమ్మవారిని వేడుకున్నారు. అలాగే బనగానపల్లెలో అలీబాగ్ దర్గాలో నారా చంద్రబాబునాయుడు నిర్దోషిగా విడుదల కావాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి సతీమణి బిసి ఇందిరాతో కలిసి బాజీ చౌదరి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

# చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావాలని ప్రత్యేక ప్రార్థనలు

సత్తెనపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త : నారా చంద్రబాబునాయుడుపై కక్ష్యపూరితంగా పెట్టిన కేసులు నుండి ఆయన త్వరగా బయటకు రావాలని, త్వరగా బెయిల్ మంజూరు కావాలని కోరుతూ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాలతో ఈ కార్యక్రమం జరిగింది. ఎస్సీ సెల్ నాయకులు లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# అంబటి తీరుతో ఆయకట్టుకు అన్యాయం

సత్తెనపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త : మంత్రి అంబటి తీరుతో ఆయకట్టుకు అన్యాయం జరుగుతుందని తెలుగుదేశంపార్టీ నాయకులు పూజల కోటయ్య అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాజకీయం కోసం తెలంగాణ కు అంబటి రాంబాబు మోకరిల్లారని విమర్శించారు. రైతు పక్షాన ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులవపక్షాన ప్రభుత్వం స్పందించాలన్నారు. జలవనరుల శాఖామంత్రిగా ఉన్న అంబటి రాంబాబు స్పందించకపోవడంతో ఖరీఫ్ పోయిందన్నారు. లీగల్ సెల్ అధ్యక్షులు ఎం.వెంకటచలపతిరావు, బోడపాటి లక్ష్మిచిన్నయ్య, దివ్వెల శ్రీనివాసరావు, ఉల్లం శేషగిరిరావు పాల్గొన్నారు.



# గ్రామంలో దారిపై అధికారులు విచారణ

బెల్లంకొండ, అక్టోబర్ 12 ప్రభాతవార్త : గ్రామంలోని దారి వ్యవహారంపై నెలకొన్న వివాదాన్ని పోలీస్‌శాఖ, రెవిన్యూశాఖ అధికారులు గురువారం విచారణ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నాగిరెడ్డిపాలెం గ్రామంలోని నూతన సచివాలయం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే విచ్చేసి ప్రారంభించి వెళ్ళిపోయారు. అటు తర్వాత సచివాలయానికి వెళ్ళే దారి లేదని, ఈ దారి తమదంటూ గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి, శశిరెడ్డి, నాగిరెడ్డి అనే అన్నదమ్ములు గ్రామస్తులకు తెలిపారు. తమ భాగ పంపిణీలో ఒకరి వాటాలో 45 సెంట్లు నివాసం ఉంటూ బాట కోసం పది అడుగుల భూమిని సొంతంగా వదులుకొని వారు జీవిస్తున్నారు. అయితే గ్రామంలో వీరు టిడిపికి అనుకూలంగా ఉండి చంద్రబాబునాయుడు బ్యానర్లు, ఫ్లెక్సీలు కట్టారు. కాగా ఎమ్మెల్యే కార్యక్రమం ఉండటంతో స్థానికులు ఆ బ్యానర్లను తొలగించారు. దీనిపై అన్నదమ్ములు ఆగ్రహం వ్యక్తం చేసి బాట లేదని గ్రామస్తులకు స్పష్టం చేశారు. ఈ విషయంపై ఆర్డీవో రాజకుమారి గ్రామానికి వచ్చి కృష్ణారెడ్డి కుటుంబంతో చర్చలు జరిపారు. అయినా వారు తగ్గకపోవడంతో వారి దారి పక్కనే ఆరు అడుగుల స్థలాన్ని బాటగా సర్వే చేయించి సచివాలయానికి వెళ్ళే దారి బాట సమస్యను పరిష్కరించారు. కాగా ఈ సచిలయం నుండి నాగిరెడ్డిపాలెం, రాజుపాలెం, గంగిరెడ్డిపాలెం గ్రామాలకు సేవలు అందించాల్సి ఉంది. కార్యక్రమంలో తహాశీల్దార్ నిర్మలా, ఎస్.ఐ. అమీర్, అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవ ర్యాలీ

అమరావతి, అక్టోబర్ 12 ప్రభాతవార్త : గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని ఎస్.ఐ. ఎస్.కె.మహమ్మద్ సుభాని, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్.ఐ. సి.హెచ్.అల్లురెడ్డి, ఫాదర్ భాస్కర్, పల్లోటి జూనియర్ కాలేజ్ డైరెక్టర్ చేతుల మీదుగా ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అగస్టీన్ స్కూల్




ప్రిన్సిపాల్ సిస్టర్ ఝాన్సీ, గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ డైరెక్టర్ సిస్టర్ విన్నారాసి, పల్లోటి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, సిస్టర్ గ్రేసి, సిస్టర్ మార్టినా జాన్, అరుల్దాస్ డాక్టర్ షరీఫ్, అగస్టీన్, స్కూల్ విద్యార్థులు, పల్నాటి జూనియర్ కాలేజ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాదుల విధుల బహిష్కరణ

గురజాల, అక్టోబర్ 12 ప్రభాతవార్తః బార్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ ప్రతి మధ్యంతర ఉత్తర్వుల పిటిషన్‌పై 20 రూపాయల స్టాంప్ విడిగా అంటించవలెనని అమలు జరుపుతున్నందుకు నిరసనగా గురజాల న్యాయవాదులు గురువారం విధులను బహిష్కరించారు. శుక్రవారం కూడా విధులను బహిష్కరించాలని తీర్మానించారు. విధులను బహిష్కరించిన న్యాయవాదుల్లో షేక్ జానీబాషా, బట్టు సుందర జ్యానమ్మ, కోట శ్రీనివాసరావు, కత్తి చలమరాజు, దార్ల కిరణ్, వేల్పుల గురు ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు చల్లా రామిరెడ్డి, కరణం కాశీ విశ్వనాథం, శానంపూడి వెంకటేశ్వరరెడ్డి, పూర్ణరెడ్డి, వెంకటేశ్వర్లు, నాగార్జున, అనంతరామయ్య, కొంగర హరిసత్యనారాయణ, బీవీ రాధాకృష్ణమూర్తి, కందిమళ్ల సూర్యరాజు, హుస్సేన్, కనకం ఆదినారాయణ, కుమారస్వామి, లింగరాజు, శ్యామలాదేవి, చీతిరాల కోటేశ్వరరావు, క్రరా చిన కోటేశ్వరరావు, చాగంటి సురేష్, పేరుపోగు సురేష్, చల్లా తిరుమలేశ్వరరావు, మణిదీప్, మల్లికా, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

# పురందేశ్వరిపై 'సజ్జల' వ్యాఖ్యలకు భాజపా ఖండన

చిలకలూరిపేట, అక్టోబర్12, ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరిపై వైసిసి ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యక్తిగతమైన ఆరోపణలను బిజెపి చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు నెల్లూరి ఈశ్వర రంజిత్, నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డిలు పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ పురంధేశ్వరి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఆమెపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం మీ యొక్క దిగజారుడు తనానికినిదర్శనం అన్నారు. మీయొక్క మద్యంపాలసీ ఏమిటి, సగటు టీస్టాల్, పూలకొట్లు, కూరగాయలవారి వద్దకూడా ఫోన్‌పే, గూగుల్‌పే వాడుతుంటే లక్షలలో వ్యాపారం చేసే మద్యం దుకాణాలలో ఎందుకు పెట్టటంలేదని వారు ప్రశ్నించారు. ఇది ప్రశ్నిస్తున్న ప్రతిఒక్కరిమీద దాడులు చేయడం, కేసులు పెట్టటం, గత నాలుగున్నర సంవత్సరాలనుంచి మీ పరిపాలనలో జరుగుతున్న విషయాలు కాదా అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో మద్యపాన నిషేదం చేస్తామని హామీ ఇచ్చిన మాట వాస్తవం కాదా అని నిలదీశారు. మీరు సమాధానం చెప్పాల్సిందిపోయి ఎదురుదాడికి దిగటం మంచి పద్ధతి కాదని వారు హెచ్చరించారు.

# 'నామట్టి-నాదేశం' మహోన్నత కార్యక్రమం: శివకుమార్

కొల్లిపర, అక్టోబరు 12 ప్రభాతవార్త: జన్మనిచ్చిన నేలతల్లిని...దేశాన్ని గౌరవించుకునేల చేపట్టిన నామట్టి–నాదేశం కార్యక్రమం ఎంతో మహోన్నతమైనదని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నాభూమి–నాదేశం ..జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే శివకుమార్, మాజీ ఎమ్మెల్యేలు ఎంపీ శివరామ కృష్ణారెడ్డి, యర్రం వెంకటేశ్వరరెడ్డి, ఎంపిపి భీమవరపు పద్మావతిలకు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. విద్యార్థులకు ప్రజా ప్రతినిధులు దేశభక్తిని, అమరవీరుల త్యాగాలు, జాతీయ జెండా విశిష్టత గురించి వివరించారు. హోలీక్రాస్, మున్నంగి, కొల్లిపర హైస్కూల్ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటంతో ప్రజా ప్రతినిధులు వారికి ప్రత్యేక బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఇంటింటికీ మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక, తహాశీల్దార్ నాంచారయ్య, ఎంపీడీఓ విజయలక్ష్మి, మండల వైద్యాధికారి లక్ష్మీసుధ, వైసీపీ మండల కన్వీనర్ అవుతు పోతిరెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి జొన్నల శివారెడ్డి, వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టిటిడికి ఎకరం భూమి కేటాయింపు

పెదకూరపాడు, అక్టోబర్ 12 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కలెక్టర్ లోతోటి శివశంకర్ ఆదేశాల మేరకు 75 తాళ్ళూరు గ్రామంలో పూర్వ సమితి ఆవరణలో కళ్యాణ మండపం నిర్మాణానికి ఎకరం భూమి కేటాయించి స్వాధీన పత్రాలను స్థానిక తహశీల్దార్ జియాఉల్ హక్ టిటిడి ప్రాపర్టీస్ తహశీల్దార్ ఏ.మధుసూదన్‌రావుకు గురువారం అందజేశారు. ఇప్పటికే రూ.2 కోట్ల విలువైన నిధులు మంజూరు కాగా దాతలు వాటాగా రూ.40 లక్షలు డిడిలు టిటిడి వారికి చెల్లించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఏఈ జగన్‌మోహన్‌రావు, టి.బాలాజీ, సర్వేయర్ శివ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి నరెడ్డి శ్రీనివాసరెడ్డి, సచివాలయ సర్వేయర్ కోమలి, విఆర్ఓ ప్రసాద్, గుత్తికొండ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ కుడి కాలువకు నీరు విడుదల చేయాలి

క్రోసూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త : సాగర్ కుడి కాలువ ద్వారా వెంటనే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని పెదకూరపాడు నియోజకవర్గ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. వేలాది ఎకరాల్లో మాగాణి సాగు లేక బీడు భూములుగా మారుతున్నాయని, వర్షాలు తక్కువగా ఉన్నందున మెట్ట పంటలైన పత్తి, మిర్చి, పసుపు, కంది, ఇతర పంటలను రైతులు సాగు చేసి ఉన్నారన్నారు. మిర్చి రైతులు ఇప్పటికే ఎకరాకు రూ.40 వేలకు పైగా ఖర్చు పెట్టారని, సరైన సాగునీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. బావుల ద్వారా, వాగుల ద్వారా సుమారు మూడు నుండి నాలుగు వేల అడుగుల వరకు పైపుల ద్వారా ఇంజన్ల సహాయంతో మిర్చి పంటలకు నీరు పెడుతున్నామన్నారు. కొన్ని ప్రాంతాల్లో నీరు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సాగర్ డ్యామ్‌లో 152 టిఎంసిల నీరు ఉన్నా ఖరీఫ్ పంటకు ఆరు తడులుగా నీరు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంతవరకు నీటిని విడుదల చేయలేదన్నారు. వెంటనే సాగునీరు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని లేనిపక్షంలో రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు.



# బాధిత కుటుంబానికి ఎస్ఐ ఆర్థికసాయం

రాజుపాలెం, అక్టోబర్ 12 ప్రభాతవార్త : ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందిన ఏసమ్మ కుటుంబానికి గురువారం ఎస్.ఐ. ఎం.నారాయణ ఆర్థిక సహాయం అందజేశారు. బెల్లంకొండ మండలం మాచయపాలెం గ్రామానికి చెందిన ఏసమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్న తలంపుతో ఎస్.ఐ. నారాయణ ఏసమ్మ భర్త మురికిపూడి ఏసోబుకు రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అందజేశారు.



# కొమ్మాలపాటి సమక్షంలో పలువురు టిడిపిలో చేరిక

క్రోసూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త : పెదకూరపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ సమక్షంలో గురువారం పలువురు టిడిపిలో చేరారు. మండలంలోని దొడ్లేరు గ్రామానికి చెందిన 45 కుటుంబాల వారు వైకాపా పార్టీని వీడి తెలుగుదేశంపార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కొమ్మాలపాటి శ్రీధర్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో రోజు రోజుకు వైకాపా పాలనతో ప్రజలు విసుగుచెందారన్నారు. టిడిపిపై ఉన్న నమ్మకంతోనే తమ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. త్వరలోనే నారా చంద్రబాబునాయుడు జైలు నుండి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని కొమ్మాలపాటి శ్రీధర్ తెలియజేశారు.



# బాల్‌బాడ్మింటన్‌లో దుర్గి విద్యార్థులు ప్రథమం

దుర్గి, అక్టోబర్ 12, ప్రభాతవార్త : జిల్లాస్థాయి బాల్‌బాడి మ్ంటన్‌లో అండర్–14లో దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. ఈ నెల 11వతేదీన పొనుగు పాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్–14 బాలుర విభాగంలో జరిగిన బాల్‌బాడ్మింటన్ టోర్నమెంట్ సెలక్షన్‌లో దుర్గి జిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించి జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచారు. ఈ టీమ్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థులు మందా ముత్తయ్య, అందుగుల దాసులు, శ్రీకాకుళంలో జరగబోయే రాష్ట్రస్థాయి బాల్‌బాడ్మింటన్ పోటీలలో స్థానం సాధించారు. జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయిలో స్థానం సాధించిన విద్యార్థులకు గురువారం పాఠశాలలో అభినందన సభ జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.కోటేశ్వరమ్మ, యంఈఓ–2 బెంజిమెన్, యస్‌యంసి సభ్యులు తోటకూర వెంకటేశ్వర్లు, వ్యాయమా ఉపాధ్యాయులు బండ్ల ప్రసాద్‌ను అభినందించారు.



# అసాంఘిక కార్యకలాపాలను దరిచేరనీయొద్దు'

దుర్గి, అక్టోబర్ 12, ప్రభాతవార్త : అసాంఘిక కార్యకలాపాలను దరిచేరనీయవద్దని కారంపూడి సి.ఐ జయకుమార్ అన్నారు. గురువారం దుర్గి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు జరిగిన అవగాహన కార్యక్రమంలో పలు సూచనలు చేశారు. అసాంఘిక చర్యలకు, ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడవద్దన్నారు. అసాంఘిక కార్యకలపాలకు పాల్పడుతున్న వారి సమాచారం తెలిస్తే తమకు తెలియచేయాలన్నారు. ఎస్సై శివ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న పవిత్రోత్సవాలు

పెదకాకాని. అక్టోబర్12. ప్రభాతవార్త: పెదకాకాని శ్రీమల్లేశ్వరస్వామి వారి దేవస్థానంములో రెండురోజుఉదయం పవిత్రోతవయులు. బ్రహ్మశ్రీమామిళ్ళపల్లి మృత్యుంజయప్రసాదు శివాచార్యవారి ప్రధానాచార్యత్వమున. దేవస్థాన స్థానాచార్యులుశ్రీపొత్తూరిసాంబశివరావు, ప్రధాన అర్చకస్వామిశ్రీ



లక్ష్మినారయణ వరప్రసాదువార్లుపర్యవేక్షణలో చతుర్వేదపారాయణ నాత్యపూజలు, గణపతి, భద్రకాళీ సమేతశ్రీవీరభద్రస్వామి, వల్లీదేవసేనాసమేతకుమారస్వామి, సుబ్రహ్మణస్వామి, నవగ్రహదేవతలహవనం, అష్టోతరశతకాలశపూజ స్వామివార్లకు గంధ పవత్రములసమర్పణ, చతుర్వేదస్వసి బలిహరణ, సాయంత్రం గం. 5. 30యాగ మంటపపూజ, పంచసూక్తహవనము, శుద్ధగంగావతార రణక్రతువుల ను. నిర్వహించినట్లు ఆలయ సహాయకమీషనర్ యన్. శ్రీనివాసరెడ్డి, పాలకమండలి ఛైర్మన్అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు. ఈకార్యక్రమములో భక్తులు, దేవస్థానపాలకమండలి సభ్యులు, పూజధికారులుపాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి: వామపక్షాలు డిమాండ్

పెదకాకాని, అక్టోబర్12. ప్రభాతవార్త: పెదకాకాని సెంటర్లో వామపక్షాల పార్టీల అధ్వర్యంలో రాష్ట్రప్రభుత్వం కరెంటు పేరుతో ప్రజలపైభారాన్ని మోపటాన్ని నిరసిస్తూ గురువారం కరపత్రాలు పంపిణీ బచేసి. సిపిఎం. సిపిఐ జెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పొన్నూరు




నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారయణ మాట్లాడుతూ కరెంట్ చార్జీలు పై మాట మార్చిన జగన్ ను ఇంటికి సాగనంపాలని తెలిపారు. ప్రజలు జగన్‌కు కరెంట్ షాక్ ఇచ్చి గద్దెదింపి ఇంటికి పంపే రోజులు దగ్గరపడ్డాయిఅని అన్నారు. ఇప్పటికే కరెంట్ భారాంతోప్రజలు అల్లాడుపోతున్నారని అన్నారు. విద్యుత్ ఛార్జీలు ఎన్నికల ముందు తగ్గిస్తామని 200యూనిట్లు వరకు అందరికీ ఉచితగా విద్యుత్ ఇస్తామాని జగన్ మాట ఇచ్చి నమ్మకద్రోహం చేశారన్నారు. ఈనెల15తేదిన అజీద్‌ఛౌక్ వద్ద ప్రజబ్యాలెట్‌నార్వహిస్తున్నాయని అన్నివర్గాల ప్రజలు హజరై జయప్రదం చేయాలని కొరారు. ఈకార్యక్రమంలో మహిళాసమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, వెనిగండ్ల సిపిఐకార్యదర్శి బుల్ల బాబురావు, బి. వీరయ్య ఆర్. మోజెస్‌బాబు, సిహెచ్ విజయలక్మి తదితరులు పాల్గొన్నారు.

## నగరాభివృద్ధిలో బిల్డర్లు భాగస్వాములు కావాలి

గుంటూరు నగరపాలక సంస్థ, అక్టోబర్ 12, ప్రభాతవార్త : గుంటూరు నగరాభివృద్ధికి బిల్డర్స్ ముందుకు రావాలని, బిల్డర్స్ సమస్యల పరిష్కారానికి నగరపాలక సంస్థ నుంచి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు. కమీషనర్ చాంబర్‌లో బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులతో కమీషనర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర భ్ంగా కమీషనర్ తొలుత



బిల్డర్స్ సమస్యలు, నగరపాలకసంస్థ తరుపున అందించాల్సి న సహకారంపై అడిగి తెలుసుకొని మాట్లాడుతూ నగరాభివృద్ధిలో బిల్డర్స్ భాగస్వాములు కావాలని, ప్రభుత్వ నిర్దేశిత పనులు సకాలంలో చెల్లించాలన్నారు. ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ దరఖాస్తుకి ముందే రెవెన్యూ విభాగం నుండి సదరు భవనానికి సంబంధించి ఖాళీ స్థల పన్ను, ఇతర పన్నులపై ఎన్‌ఓసి ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవనాలకు పోస్ట్ వెరిఫికేషన్ కూడా వేగంగా పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సిటి ప్లానర్‌ను ఆదేశించారు. సమావేశంలో అదనపు సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్, డిప్యూటీ సిటి ప్లానర్ మహాపాత్రో, నరేడ్కో క్యాపిటల్ జోన్ ప్రతినిధులు వి. శ్రీనాథ్, సీతారామయ్య, సురేష్, దుర్గాప్రసాద్, మదుసూధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అలరిస్తున్న ఫెస్టివల్ ఎగ్జిబిషన్

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త : దసరా పండుగ సందర్భంగా ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులందరితో ఆనందంగా గడిపేందుకు దసరా ఫెస్టివల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు జి. జానకీ రామ్ పేర్కొన్నారు. స్థానిక లాడ్జి సెంటర్‌లోని ఏఎల్ బిఈడి కళాశాల ప్రాంగణంలో దసరా ఫెస్టివల్ ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఏఈఎల్‌సి మోడల్ బిషప్ మోస్ట్ రెవ. పరదేశి బాబు, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి, ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు జానకీరామ్ మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా నగరవాసులందరూ కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడిపేందుకు దసరా ఫెస్టివల్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ముఖ్యంగా లేడిస్ క్లాత్ ఐటమ్స్, హైదరాబాద బ్యాంగిల్ స్, మట్టిగాజులు, చిన్నపిల్లలకు సంబంధిచిన ఆటవస్తువులు, బొమ్మలు, లేడిస్ జ్యూవెలరీ ఐటమ్స్, ప్లాస్టిక్ వస్తువులు గృహ అలంకరణ వస్తువులు వంటి వివిధ రకాల స్టాల్ స ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఆహ్లాదాన్ని కలిగించే రంగులరాట్నం, డిస్కో డ్యాన్ స, చిన్నపిల్లలకు సంబంధించిన వివిధ రకాల ఆట వస్తువులు ఏర్పాటు చేయడం జరిగిందని జానకీరామ్ తెలిపారు.

## బాట్లా హౌస్ కేసు.. ఉగ్రవాది ఆరిజ్‌ఖాన్‌కు మరణశిక్ష తగ్గింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్ కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల నాటి ఈ కేసులో ఉరిశిక్ష పడిన దోషి, ఇండియన్ ముజాహిదీన్ ఉగ్రవాది ఆరిజ్‌ఖాన్ మరణశిక్షను ధృవీకరించేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. అతడి శిక్షను జీవిత ఖైదుగా మారుస్తున్నట్లు వెల్లడించింది. ఢిల్లీ పోలీసు ఇన్‌స్పెక్టర్ మోహన్‌చంద్ హత్య, ఇతర అభియోగాలపై రెండేళ్ల క్రితం ఢిల్లీలోని ట్రయల్ కోర్టు ఆరిజ్‌ఖాన్‌ను దోషిగా తేల్చి మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. 2008 సెప్టెంబరు 13న ఢిల్లీలోని అయిదు ప్రదేశాల్లో బాంబు పేలుళ్లు జరిగాయి. ఆ ఘటనలో 39 మంది మృతిచెందగా మరో 150 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటన జరిగిన ఆరు రోజులకు ఢిల్లీ స్పెషల్ పోలీసులు కేసు దర్యాప్తులో భాగంగా ఓ ఆపరేషన్ చేపట్టారు. ఇండియన్ ముజాహిదీన్ సంస్థకు చెందిన ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో జామియా నగర్‌లోని బాట్లా హౌస్ ప్రాంతంలోని ఓ భవనానికి వెళ్లారు. పోలీసులను చూసి వెంటనే ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇందులో ఇన్‌స్పెక్టర్ మోహన్‌చంద్ శర్మ అమరుడయ్యారు. పోలీసులు కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందారు. సంఘటనా స్థలం నుంచి ఆరిజ్‌ఖాన్, షాజాద్ అహ్మద్ పరారయ్యారు. ఇందులో షాజాద్‌ను 2010లో పోలీసులు అరెస్టు చేశారు. 2013 జులైలో అతనికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. పరారీలోని ఆరిజ్‌ఖాన్‌ను పదేళ్ల తర్వాత 2018లో నేపాల్‌లో అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపర్చారు. ఆ తర్వాత ఈ కేసుపై విచారణ జరిపిన ఢిల్లీ ట్రయల్ కోర్టు ఆరిజ్‌ఖాన్‌ను దోషిగా తేల్చింది. ఇది అరుదైన కేసుల్లో ఒకటిగా పేర్కొన్న న్యాయస్థానం అతడికి మరణశిక్ష ఖరారు చేసింది. దీంతోపాటు రూ. 11లక్షల జరిమానా కూడా విధించింది. ఇందులో రూ. 10 లక్షలను మోహన్‌చంద్ శర్మ కుటుంబానికి ఇవ్వాలని ఆదేశించింది. అయితే ట్రయల్ కోర్టు ఏ దోషికైనా ఉరిశిక్ష విధిస్తే ఆ తీర్పును హైకోర్టు పరిశీలించి శిక్షను ధృవీకరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఆరిజ్‌ఖాన్ శిక్షను ధృవీకరించేందుకు హైకోర్టుకు రిఫరెన్స్ రాగా అతడి శిక్షను జీవితఖైదుకు తగ్గిస్తూ నేడు తీర్పు వెలువరించింది.

## సరస్వతీ రాజు అయ్యర్‌కు ఓషన్ కన్జర్వేటివ్ మీట్‌కు ఆహ్వానం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు12, ప్రభాతవార్త: వర్సిటీ సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగపు ప్రొఫెసర్ సరస్వతీ రాజు అయ్యర్‌కు ప్రతిష్టాత్మక మీట్‌లో పాల్గొనేందుకు ఆహ్వానం అందింది. ఈ సందర భ్ంగా ఆమె మాట్లాడుతూ అమెరికాలోని కాలిఫోర్నియాలో ఈనెల 16,17 తేదీల్లో జరిగే సోషల్ సస్టైనబులిటి అడ్వైజర్ గ్రూప్ మీటింగ్‌లో పాల్గొనేందుకు వెళ్ళనున్నట్లు పేర్కొంది. ఈమీట్‌లో సోషియో ఎకనామిక్స్ స్టడీ ఇన్ ష్రిం ఫార్మింగ్ కమ్యునిటీస్ ఇన్ ఆంధ్రప్రదేశ్‌లో అనే



అంశంపై తాను చేసిన పరిశోధనపై పత్ర సమర్పణ చేయనున్నట్లు వివరించారు. ఈమీట్‌లో అమెరికా, ఆస్ట్రేలియా, జర్మనీ, చైనా, వియత్నాం, సౌత్ ఆఫ్రికా, ఈస్ట్రన్ ఆఫ్రికా, ఫిలిప్పైన్స్, ఇండోనేషియా దేశాల నుంచి పరిశోధకులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా గురువారం వీసి ప్రొఫెసర్ పి. రాజశేఖర్ అయ్యర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో సిడిసి డీన్ ఆచార్య కె. మధుబాబు ఉన్నారు.

## చిట్టిప్రోలుకు అంతర్జాతీయ తృతీయ బహుమతి



గుంటూరు విద్య, అక్టోబర్ 12, ప్రభాతవార్త : ప్రముఖ సాహితీవేత్త చిట్టిప్రోలు వెంకటరత్నం కు మండలి ఫౌండేషన్ తెలుగు భారతీ గొప్పదనం గురించిన గీతరచనలో ప్రపంచంలో ఉన్న తెలుగు వాళ్ళందరి పరిధిలో నిర్వహించిన పోటీలో తృతీయ బహుమతి లభించింది. ఆయన ఇప్పటివరకు మధర్ థెరిస్సా జీవిత చరిత్ర అనువాద గ్రంధమైన అమ్మకథతో ఏడు గ్రంధాలు ప్రచురించారు. చారిత్రక ప్రాధాన్యం గల పల్నాటి నాయకురాలు నాగమ్మ ఊరైన గామాలపాడు వీరి స్వగ్రామం, తండ్రి చిట్టిప్రోలు కృష్ణమూర్తి 2008లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, కనకాభిషేక సన్మాన స్వీకర్త అమర అమరావతి సాహితీమిత్రులు అధ్యక్షులు డాక్టర్ రావి రంగారావు, ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ బీరం సుందరరావు, వెంకటరత్నానికి అభినందనలు తెలిపారు.

## కుటుంబాల ఆర్థికస్థితిని దెబ్బతీస్తున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త : ద్రవ్యోల భణం, నిరుద్యోగ సమస్యపైన సరైన దృష్టి సారించాల్సి న అవసరం ఉందనీ లేకుంటే ప్రజల జీవితాలు మరింత దుర్భరంగా మారతాయని దేశ ఆర్థిక పురోగతి దెబ్బతింటుందని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న




వేంధావులు, విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. సంస్థ కార్యాలయంలో కుటుంబాల బడ్జెట్లు - పొదుపు తగ్గుదల, ఖర్చుల పెరుగుదల అంశంపై చర్చ జరిగింది. చర్చను సీనియర్ అర్ధశాస్త్ర అధ్యాపకులు సి. సుబ్బారెడ్డి ప్రారంభిస్తూ ద్రవో ల్బనం, నిరుదో గంతో నిజ ఆదాయాలు, తగ్గుతున్నాయని, కుటుంబ అవసరాలకు చేసే రుణాలు సైతం పొదుపుమొత్తాల్లో క్షీణతకు దారితీస్తున్నాయన్నారు. విశ్లేషకులు చంద్రయ్య మాట్లాడుతూ గత దశాబ్దకాలంలో ఒక్కసారిగా భారత్‌లో కుటుంబాల నికర పొదుపు తగ్గటానికి ప్రధానంగా ద్రవ్యోల్బణం, నిరుద్యోగం కారణాలన్నారు. విద్యావేత్త ఆర్. వి. సింగరయ్య మాట్లాడుతూ పొదుపు తగ్గిపోవడంతో కుటుంబాల ఆర్థిక స్థితి దెబ్బతింటుందని, దీనిప్రభావం దేశ ఆర్థికంపైన పడుతుందన్నారు. భారత్‌లో ఆర్థిక అసమానతలు తగ్గించడానికి ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. చర్చలో వెంకటరత్నం, మురళీకృష్ణ తదితరులు ప్రసంగించారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు: డేగల

గుంటూరు క్రైమ్, అక్టోబర్ 12, ప్రభాతవార్త : ఓటమి భయంతోనే సీఎం జగన్ వ్యవస్థల్ని అడ్డుపెట్టుకొని చంద్రబాబు పై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ మండిపడ్డారు. గురువారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ప్రభాకర్ మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నర్‌రింగ్‌రోడ్డు, ఫైబర్ గ్రిడ్ అంటూ ఒకదాని తర్వాత మరో కేసు పెడుతున్నారు. టిడిపి ప్రభుత్వ హాయాంలో రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేశారు, కానీ జగన్



రాజకీయ కక్షతోనే దాన్ని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా చేశారు. డబ్బు ఎంతో తెలియకుండా, ఎవరి ఖాతాల్లోకి వెళ్ళిందో తేలకుండా చంద్రబాబు తప్పుచేశాడని ఎలా అంటారు? అని అన్నారు. ఇందులో ఎలాంటి అవినీతి జరగకున్నా కేవలం రాజకీయ కక్ష, దురాలోచనతోనే అక్రమ కేసులు మోపుతున్నారు. వ్యవస్థల్నీ మ్యానేజ్ చేసి చంద్రబాబుకి బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారు. దళితుడ్ని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు బెయిల్ ఇప్పించి బయటకు తెచ్చారు. వైసీపీ పాలనలో నేరస్థులు బయట తిరుగుతున్నారు, నిరాపరాధులు చెరసాల్లో ఉంటున్నారు. అరాచక పాలనకు కాలం చెల్లింది, జగన్‌రెడ్డి చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒక్కటి కూడా నిరూపించలేదు. ఎన్ని కేసులు పెట్టినా భయపడేదిలేదు, ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం, 43వేల కోట్లు దోచుకొని 10ఏళ్ళ నుంచి జగన్ బెయిల్ పై తిరుగుతున్నారు. జగన్‌లా చంద్రబాబుకి వ్యవస్థల్ని మ్యానేజ్ చేయడం రాదు, జగన్ పరిస్థితి ఎప్పుడు ఎలా ఉంటుందో ఆయనకే తెలియదు. అధికారం కోల్పోతే జైలు కెళ్ళడం ఖాయమని తెలిసే, పదే పదే అబద్దాలు, అసత్యాలతో ప్రజల్ని నమి ్మంచేందుకు వెంపర్లాడుతున్నాడు, తనపై ఉన్న అవినీతి కేసుల విచారణ తిరిగి న్యాయస్థానాల్లో మొదలైతే చాలు జగన్‌కు నిద్రపట్టదు, చంద్రబాబు నాయుడు నిజంగా తప్పుచేసి ఉంటే... స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు.. ఫైబర్ నెట్ ప్రాజెక్టు.. ఇన్నర్ రింగ్‌రోడ్డు అంశాల్లో నిజంగా అవినీతి జరిగి ఉంటే, జగన్ ఇన్నాళ్ళు చంద్రబాబుని, టిడిపిని వదిలేసేవాడా? దాదాపు 11ఏళ్ళుగా తనపై ఉన్న కేసుల విచారణకు హాజరు కాకుండా, న్యాయస్థానాలకు కుంటిసాకులు చెప్పి తప్పించుకుంటూ, సిగ్గులేకుండా చంద్రబాబుపై నిందలేస్తున్నావా జగన్‌రెడ్డి? జైల్లో పెట్టింది చంద్రబాబుని కాదు, రాష్ట్ర ప్రజల్ని అన్న సంగతి జగన్ గుర్తుంచుకోవాలన్నారు.

## గ్రౌండ్ ఆపరేషన్‌కు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్ దళాలు

**జెరుసలెం, గాజా, అక్టోబరు 12 :** హమాస్ మిలిటెంట్లు సృష్టించిన మారణకాండకు ప్రతిగా ఇజ్రాయెల్ సైన్యం గాజాపై విరు చుకుపడుతోంది. ఇప్పటి వరకు కేవలం వైమానిక దాడులు మాత్రమే జరిపిన ఇజ్రాయెల్ దళాలు.. ఇకపై గాజాలో అడుగు పెట్టడానకి (గ్రౌండ్ ఆపరేషన్) సిద్ధమవుతున్నాయి. అయితే, దీనిపై రాజకీయ నాయకత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోనట్లు సమా చారం. మరోవైపు తమ దళాలు గాజాలో క్షేత్రస్థాయి యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయని దీనిపై నేతల నుంచి నిర్ణయం వెలువడిన వెంటనే రంగంలోకి దిగుతాయని ఇజ్రాయెల్ ఆర్మీ అధికారిక ప్రతినిధి రిజర్డ్ హెచ్ గురువారం మీడియా సమావేశం వెల్లడించారు. హమాస్ గ్రూప్ ఉనికి భూమిపై లేకుండా చేస్తామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు ఇప్పటికే ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పటికే ఇజ్రాయెల్ సైన్యం 3,60,000 రిజర్వు ఆర్మీని రంగంలోకి దింపింది. మరోవైపు హమాస్ మిలిటెంట్ల చేతిలో ఇజ్రాయెల్ వాసులు బందీలుగా ఉండటంతో గ్రౌండ్ ఆపరేషన్ విషంలో ఇజ్రాయెల్‌సైన్యం ఆచితూచి వ్యవహరిస్తోంది. గాజాలో జనసాంద్రత అధిక. దీంతో ఇజ్రాయెల్ సైన్యానికి ఇక్కడి వీధుల్లో మిలిటెంట్ల వేట కత్తిమీద సాములాంటిది. కానీ, అర్బన్ వార్ఫేర్‌లో ఇజ్రాయెల్ సైన్యానికి అద్భుతమైన అనుభవం ఉంది. ఇందుకోసం వేల సంఖ్యలో ఇజ్రాయెల్ దళాలు గాజా నగరంలోకి ప్రవేశించి హమాస్ మిలిటెంట్లను ఏరివేస్తాయని అంచనా గాజాలోకి హమాస్‌కు ఆయుధాలు అందకుండా భూ, జల వాయుమార్గాలను ఇజ్రాయెల్ మూసివేసింది. ఇప్పటికే గాజాకు నీరు, విద్యుత్ సరఫరా నిలిపివేసింది. హమాస్ విలిటెంట్లు ఉపయోగిస్తున్న కమ్యూనికేషన్ వ్యవస్థను ధ్వంసం చేసింది. గ్రౌండ్ ఆపరేషన్ మొదలైన తర్వాత ఇజ్రాయెల్ దళాలు గాజాలోని ప్రతి ఇంటికి హమాస్ మిలిటెంట్లు వెతికి మరీ మట్టుబెడతాయి. అయితే , గాజాలోని సొరంగాల నెట్‌వర్క్‌లో నక్కిన వారిని బయలకు తీసకొచ్చి అంతం చేయడం ఇజ్రాయెల్ ముందున్న అతి పెద్ద సవాల్ మరోవైపు ఇజ్రాయెల్‌తోపాటు ఇతర దేశలలకు చెందిన పౌరులు హమాస్ వద్ద బందీలుగా ఉండటంతో వారి ప్రాణాలకు హాని కలగకుండా.. మిటిటెంట్లను మట్టుబెట్టాల్సి రావడం ఇజ్రాయెల్ దళాలుకు ఆపరేసన్ సంక్లిష్టంగా మార్చేశాయి.

## చంద్రబాబుపై అక్రమ, అన్యాయపు కేసులు నిలబడవు



గుంటూరు క్రైమ్, అక్టోబర్ 12, ప్రభాతవార్త : ప్రజలకు అండగా నిలిచి పోరాడుతున్న ప్రజానేత "చంద్రబాబు పై అక్రమ, అన్యాయపు కేసులు నిలబడవు" అని "రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో ప్రజా హృదయ విజేత చంద్రబాబు అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెదేపా నేత, ఆంధ్ర రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య అన్నారు. స్థానిక గుజ్జనగుండ్ల వద్ద గల ఆయన కార్యాలయంలో మీడియా మిత్రులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడిపై అక్రమంగా పెట్టిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసు అక్రమ, అన్యాయపు, కక్షసాధింపు కేసు అని వైసీపీ వారికి తెలుసని అన్నారు. అక్రమ అరెస్టు నెల దాటినా ఇంతవరకు కరెక్టు ఆధారాలు, సాక్ష్యాలు చూపలేదని ముందు లక్షల కోట్లు అని, తర్వాత వందలకోట్లు అని చెప్పి చివరకు రూ. 27కోట్లకు అని రోజుకో మాట, పూటకో సమాధానం చెపుతున్నారని ఈ కేసులు విషయంలో చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి ఒకటేమాట చెబుతున్నారని ఇందులో చంద్రబాబు ఎటువంటి తప్పుచేయలేదన్నారు. వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలన, నిర్ణయాలు ప్రశ్నించే వారిని బయపెట్టడానికి ప్రయత్నం చేయడం వారి అసమర్థత పాలనకు నిదర్శనమని డాక్టర్ శేషయ్య అన్నారు.

## తెలుగువారు గర్వించదగ్గ సంగీత దర్శకులు సాలూరి

గుంటూరు కల చ్రరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త : తెలుగు సినీరంగంలో సుమారు ఐదు దశాబ్దాల పాటు మధురమైన గీతాలందించి తెలుగు వారందరికీ గర్వకారణంగా నిలిచిన సంగీత దర్శకుడు సాలూరి రాజేశ్వరరావు అని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు నివాళులర్పించారు. సంస్థ




కార్యాలయంలో ప్రముఖ సంగీత దర్శకుడు సాలూరి రాజేశ్వరరావు జయంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రచయిత్రి, ఫ్రీలాన్స్ జర్నలిస్టు పింగళి భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ ఎన్నో అజరామరమైన వెండితెర వెలుగులకు సంగీతపు మధురిమలు అందించిన సాలూరి రాజేశ్వరరావు సంగీత సరస్వతి వరాల పుత్రుడిగా పేరొ ందారన్నారు. ప్రముఖ నాటక రచయిత డాక్టర్ బి. వి. రామ్‌కుమార్, సంగీత విద్వాంసుడు వి. ఎన్. మలే ్లశ్వరరావు గాయకులు రాజశేఖర్, పోతురాజు, నారాయణయ్య, రత్నాజీ, పి. ఎస్. మూర్తి తదితరులు సాలూరి రాజేశ్వరరావు స్వరపరచిన పాటలను అద్భుతంగా ఆలాపించి వారికి నివాళులర్పించారు.

## సైన్స్ సబ్జెక్టుల ద్వారా భావి శాస్త్రవేత్తలు

గుంటూరు విద్య, అక్టోబర్ 12, ప్రభాతవార్త : పాఠశాల స్థాయిలో విద్యార్థులు సామాన్య, భౌతిక, రసాయన శాస్త్రాల సబ్జెక్టులపై పట్టు సాధించడం ద్వారా భవిష్యత్తు శాస్త్రవేత్తలు గా రాణించవచ్చని ప్రజ్ఞ విద్యాసంస్థల కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ పేర్కొన్నారు. స్థానిక నగరంపాలెం



ప్రజ్ఞ మెడి, టెక్నో పాఠశాల్లో మూడవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సామాన్య, భౌతిక, రసాయన శాస్త్రాల సబ్జెక్టులపై అకడమిక్ డయాగ్రమ్స్ పై మోడల్ స పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చక్రనాగ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్‌తో పాటు ఇతర సబ్జెక్టుల్లో పోటీతత్వం ఉండడం వల్ల వారిలో దాగిఉన్న అంతర్గత నైపుణ్యాలు వెలుగులోనికి వస్తాయని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

## యువకుని చేయి కాపాడిన లలితా హాస్పటల్ వైద్యులు

గుంటూరు క్రైమ్, అక్టోబర్ 12, ప్రభాతవార్త : 42ఏళ్ళ ట్రాక్టర్ డ్రైవర్ సెప్టెంబర్ 21న రోడ్డు ప్రమాదానికి గురై కుడిచేతికి గాయం కావడంతో వలన చేయి నీలిరంగుకి మారి, తిమ్మిరి ఏర్పడింది, మోచేయి మరియు మణికట్టు వద్ద ఎటువంటి నాటి తెలియలేదు. దాదాపు చేయిపోయే



స్థితిలో లలితా సూపర్ స్పెషాలిటిస్ హాస్పటల్‌కు తీసుకురాగా, అక్కడి వైద్యులు పరీక్షించి, కుడిచేతికి రక్తాన్ని సరఫరా చేసే దమని (రక్తనాళం)పూర్తిగా తెగిపోయిందని కనుగొన్నారు. వాస్కులర్ సర్జరీ బృందం డాక్టర్ అవినాష్ తాడిబోయిన (చీఫ్ కార్డియోథోరాసిక్ మరియు వాస్కులర్ సర్జన్), డాక్టర్ అనురాగ్ పోలవరపు (చీఫ్ ఎండోవాస్కులర్ ఇంటర్వేన్షన్), డాక్టర్ రవికుమార్ (సిటివిఎస్ సర్జన్), డాక్టర్ కె. ఆనంద్‌బాబు, డాక్టర్ సునీల్‌నందా (మత్తువైద్యులు), కాలు నుండి సిరను ఉపయోగించి ఎమర్జెన్సీ వాస్కులర్ రీకన్‌స్ట్రక్షన్ సర్జరీ చేశారు. ఇప్పుడు రోగి తన కుడి చేతితో మునుపటి లాగా అన్ని పనులు చేయగలుగుతున్నాడు, వైద్యులు తన చేతితోపాటు తన కుటుంబ భవిష్యత్తును కూడా కాపాడరని ఆ రోగి తెలియజేశాడు.

## పెరుగుతున్న నిరాశ్రయుల సంఖ్య

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త : కటిక నేలనే పట్టుపరుపుగా భావించి ఆకాశం నీడలో ప్లాట్‌ఫారం మీద, ఫ్లైఓవర్ క్రింద, దేవాలయాలు, బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంగణాల్లో, మూసేసిన షాపుల ముందు ఉండేవారి సంఖ్య నానాటికి పెరిగిపోతుండడం పట్ల అవగాహన సంస్థ ఆందోళన ప్రకటిస్తుంది. రాత్రి 9గంటల తర్వాత నగరవీధుల్లో దాదాపు రెండువేలమంది నిరాశ్రయుల లెక్క తేలుతుందని, నగరంలో ఏర్పాటుచేసిన షెల్ టర్లు తూతూమంత్రంగా కొనసాగుతున్నాయని అవగాహన సంస్థ విమర్శిస్తుంది. నిరాశ్రయుల జీవన స్థితిగతులపై ఐక్యరాజ్యసమితి చేసిన సూచనలు భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.

## దేశానికే అన్నదాత డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త : దేశ ప్రజలకు ఆహార కొరత తీర్చిన గొప్ప మానవతావాది డాక్టర్ ఎం. ఎస్. స్వామినాథన్ అని భారతదేశం గరి ్వంచదగ్గ శాస్త్రవేత్త అని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సంస్మరణ కార్యక్రమంలో సంస్థ సభ్యులు నివాళులర్పించారు. స్వామినాథన్ చిత్రపటానికి సంస్థ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. సభలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయరంగాన్ని విప్లవాత్మక మలుపు తిప్పిన ఓ దార్శనికుడిని మనదేశం కోల్పోయిందన్నారు. ఉత్తమరైతు పురస్కార గ్రహీత బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నో గడ్డు పరిస్థితుల నడుమ స్వామినాథన్ మొక్కవోని పట్టుదల, నిబద్ధత, ముందుచూపుతో ఉజ్వల వ్యవసాయ శకానికి నాంది పలికారన్నారు. కార్యక్రమంలో హేతువాద నాయకుడు చంద్రశేఖర్, డాక్టర్ సురేష్‌కుమార్, వి. సత్యనారాయణ తదితరులు నివాళులర్పించారు.



గురువారం మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

# వెనుకబడిన ప్రాంతాలపై స్పష్టత లేని సిఎం

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సమైక్య ఉద్యమానికి శ్రీకారం: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, అక్టోబరు 12 ప్రభాతవార్త బ్యూరో :** వెనుకబడిన ప్రాంతాలపై స్పష్టత లేని అసమర్థపు ముఖ్యమంత్రి ఎపిలో కొనసాగుతున్నాడని, వేల కోట్లతో ఏర్పాటైన అమరావతి రాజధానిని ధ్వసం చేసి మూడు రాజధానులకు మొగ్గు చూపుతున్న సిఎం జగన్ మోహన్‌రెడ్డి సుప్రీం కోర్టు ఉత్తర్వులను దిక్కరించడమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామ కృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, ఇతర నాయకులతో కలిసి విలే కర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరితో ఎపి జరుగుతున్న అన్యాయాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టీఎంసిల నీటిలో తెలంగాణకు 299, ఆంధ్రాకు 512 టీఎంసిల నీటిని కేటాయించారని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ తీర్పు పెండింగ్‌లో ఉందని రామకృష్ణ గుర్తు చేశారు. విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం సహాయ రెండు తెలుగు రాష్ట్రాలు కలసి నీటి వాటాలపై నిర్ణయాలు చేసుకుని అందుకు విరుద్ధంగా నేడు బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఘాటుగా విమర్శించారు. గతంలో కర్ణాటకలో అప్పర్ భద్రా ప్రాజెక్టునిర్మాణం, నేడు కృష్ణాజలాల పున: పంపిణీ వ్యవహారంలో ఎపికి తీవ్ర అన్యాయం జరుగుతుంటే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నోరు మెదపకుండా ఉన్నాడని ఏకరువు పెట్టారు. కృష్ణా జలాలపై కేంద్ర మంత్రి మండలి నోటిఫికేషన్ ఇచ్చిన రోజు ఎపి సిఎం జగన్ ఢిల్లీలోనే ఉన్నాడని ఆయనతో ఏ మంత్రి మాట్లాడలేదని కనీసం సిఎం జగన్ కేంద్ర జల వనరులశాఖ మంత్రి షకావత్‌ను సైతం కలవకపోవడం దుర్మార్గమని తూర్పారబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వార్థ ప్రయోజనాలకు రాయల సీమ, నెల్లూరు, ప్రకాశం, సాగర్‌ఆయకట్టు ప్రాంతాలకు తీవ్రంగా అన్యాయం జరుగుతోందని నీటి కేటాయింపుఏల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ నెల 18న కడప జిల్లా కేంద్రంలో 12 జిల్లాల నాయకులను ఆహ్వానించి భారీగా సదస్సు ఏర్పాటు చేశామని, అదే విధంగా 14న తెలుగు దేశం పార్టీ విజయవాడలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరవు తున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఇంత జరుగుతున్నా ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిజెపి ప్రభుత్వానికి జీ హుజూర్ అంటూ సాగిల పడుతున్నాడని విరుచుకు పడ్డారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయడం లేదని, ఏపికి ప్రత్యేక హోదా కల్పించడం లేదని, విశాఖ స్టీల్ ప్లాంట్ తరలిస్తున్నా సిఎం జగన్ ఏమీ మాట్లాడటం లేదని దుమ్మెత్తి పోశారు. ప్రస్తుతం బజెపి ప్రభుత్వం ఎపికి రావాల్సిన సాగు తాగునీటికి అడ్డు తగులుతున్నారని ఈ అన్యాయాన్ని సహించమని రామకృష్ణ స్పష్టం చేశారు. కేంద్రంపై పెద్ద ఎత్తున సమైక్య ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, నగర కార్యదర్శి శ్రీరాములు పాల్గొన్నారు.

# ఆర్టిసి బస్సులో మాజీ మంత్రి పరిటాల సునీత ప్రయాణం

## బాబుతోనే నేను కార్యక్రమంలో భాగంగాప్రయాణికులను కలిసిన సునీత



**అనంతపురం, అక్టోబరు 12 ప్రభాతవార్త బ్యూరో:** చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మాజీ మంత్రి పరిటాల సునీత అన్నివర్గాల వారిని కలుస్తున్నారు. గ్రామ గ్రామానికి వెళ్లడమే కాకుండా వినూత్నంగా ముందుకెళ్తున్నారు. ఇందులో గురువారం ఆర్టిసి బస్సులో ప్రయాణం చేస్తూ ప్రయాణికులకు చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించారు. కనగానపల్లి మండలం గుదివాండ్లపల్లి నుంచి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్గ మధ్యంలో రైతులు, కూలీలను కలుస్తూ చంద్రబాబు అక్రమ అరెస్టు మీద కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆ మార్గంలో ఆర్టిసి బస్సురాగా ఆమె బస్సు ఆపి ప్రయాణికులతోపాటు కొంత దూరం ప్రయాణించారు. వారి సమస్యలు తెలుసుకోవడంతోపాటు చంద్రబాబు అక్రమ అరెస్టును వారికి వివరించారు. ఇందుకు సంబంధించి కరపత్రాలు కూడా అందజేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్ అంశంలో ఎలాంటి అవినీతి చేయకపోయినా, అక్రమంగా జైలుకు పంపారన్నారు. చంద్రబాబు రాష్ట్రానికి ఏం చేశారో.. సిఎం జగన్‌రెడ్డి ఏం చేశారో ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. చంద్రబాబు అరెస్టుపై అన్ని వర్గాల వారు ఆగ్రహంగా ఉన్నారని సునీత అన్నారు. రానున్న రోజుల్లో దీనికి ప్రజలే బుద్ధి చెబుతారని సునీత అన్నారు.

# రైల్వేలో పటిష్టమైన నిఘా వ్యవస్థ

## ప్రయాణికుల రక్షణకై ప్రత్యేక చర్యలు: రైల్వే ఐజి



మీడియాతో మాట్లాడుతున్న రైల్వే ఐజీ అరోమా సింగ్ ఠాగూర్

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 12 ప్రభాతవార్త:** ప్రయాణికుల, రైల్వే ఆస్తుల పరిరక్షణకై రైల్వే శాఖ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే రక్షణ దళం జోనల్ ఐజీ, ప్రిన్సిపాల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ అరోమాసింగ్ ఠాకూర్ తె లిపారు. రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం గుంతకల్లు డివిజన్‌కు విచ్చేసిన ఆమె గురువారం స్థానిక డిఆర్‌ఎం కార్యాలయంలో డిఎస్‌సి టి.మురళీ కృష్ణ, ఎఎస్‌సిబి ఎన్. మిశ్రాలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో నేరాల నివారణకై జిఆర్‌పి, స్థానిక పోలీసులతోపాటు ప్రయాణికులకు పటిష్టమైన రక్షణ చర్యలను తీసుకుంటున్నామన్నారు. డివిజన్ పరిధిలో 25 శాతం మేర ఆర్‌పిఎఫ్ మహిళా సిబ్బంది పని చేస్తున్నారని వారి సౌకర్యార్థం ధర్మవరం, రాయచూరు, గుంతకల్లులలో ప్రత్యేకంగా బారెక్స్‌లతోపాటు తిరుపతి సబ్ డివిజనల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. డివిజన్‌లో కొంత మేరకు ఖాళీల సమస్య ఉన్నప్పటికీ, ప్రయాణికులకు రక్షణా కల్పించడంలో అది పెద్ద సమస్య కాదన్నారు. అంతకు ముందు ఆమె రైల్వే రక్షక దళం సమర్పించిన కవాతు స్వీకరించి, అనంతరం తన అధికారులతో కలిసి డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్‌ను రైల్వే ఎస్పీ చౌడేశ్వరిలను గౌరవ పూర్వకంగా కలిశారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో డివిజన్ పరిధిలోని వివిధ సర్కిల్స్‌లో పనితీరుపై క్రైమ్ మీటింగ్‌ను నిర్వహించి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఐపిఎఫ్‌లు బెనయ్య, మధుసూధన్ గౌడ్, ఆనందప్ప, జయప్రకాష్‌రెడ్డి, రవిశంకర్‌రావు అధిక సంఖ్యలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాచార శాఖ సేవలు అసాధారణం

## సంక్షేమ ఫలాలు ప్రజలు సద్వినియోగం చేసుకొనడానికి చేయూత

### ఐ అండ్ పిఆర్ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



గురువారం విజయవాడలో సమాచారశాఖ పత్రాలను ఆవిష్కరిస్తున్న ఐఅండ్‌పీఆర్ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ, అక్టోబరు 12, ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్షేమ ఫలాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవడంలో ఎపి సమాచార, పౌరసంబంధాల శాఖ అందిస్తున్న సేవలు అపూర్వం, అనితర సాధ్యమని ఐ అండ్ పిఆర్ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం గురించి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వెళ్లడంతో మీడియా అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. విజయవాడ గోపాల్‌రెడ్డిలోని ప్రభుత్వ అతిథి గృహ ప్రాంగణంలో ఉన్న జిల్లా సమాచార, పౌరసంబంధాల కార్యనిర్వాహక విభాగం, మీడియా సమావేశ మందిరాన్ని గురువారం ఐ అండ్ పిఆర్ రాష్ట్ర కమీషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్‌లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. సమాచారశాఖ సేవల పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చి 35 సంక్షేమ పథకాలను సమాచార, పౌరసంబంధాల శాఖ అందరికి అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో గురుతర పాత్రను నిర్వహి స్తుందన్నారు. ఇందులో మీడియా తమకు మంచి చేయూతను ఇస్తుందన్నారు. సమాచార శాఖకు, మీడియాకు జిల్లా కలెక్టరు ఢిల్లీరావు ఇస్తున్న చేయూత అభినందనీయమన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా మీడియాకు పూర్తిస్థాయి సహకారాన్ని అందించేదిశలో పూర్తి స్థాయి సాంకేతిక, సమాచార వ్యవస్థను అందుబాటులో ఉంచామన్నారు. సమావేశ మందిరం మీడియాకు అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం రాయితీని అందించే విషయంలో జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తీసుకున్న చొరవ ప్రశంసనీయమన్నారు. జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ప్రజా అభ్యున్నతి కార్యక్రమాల అమలులో సమాచార శాఖ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఎప్పటికప్పుడు మీడియాకు రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ సమాచారాన్ని, ఫోటోలను వీడియో క్లిపింగ్స్‌ను అందించడంలో సమాచార శాఖ పనితీరు అనిర్వచనీయమన్నారు. అందుకే సమాచారశాఖకు, మీడియాకు ఉపకరించే రీతిలో భవన సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఐఅండ్‌పీఆర్ జాయింట్ డైరెక్టర్లు పి.కిరణ్ కుమార్, కస్తూరిబాయి, డీఐపీఆర్వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్వో ఎస్వీ మోహనరావు, డ్వామా పీడీ జె.సునీత, డీపీవో జయచంద్ర గాంధీ, జిల్లా సాంఘిక సంక్షేమ విద్యాలయాల సంస్థ అధికారిణి బి.సుమిత్రదేవి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ జె.సుమన్, సమాచారశాఖ ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పార్టీని నమ్ముకున్న వారికి అండగా జగన్

## శాసనమండలి విప్, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్



**గూడూరు, అక్టోబరు 12, ప్రభాతవార్త :** పార్టీని నమ్ముకుని అంకితభావంతో పనిచేసిన వారికి తగిన గుర్తింపు గౌరవం కలిగించే మహోన్నత వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని శాసన మండలి విప్ ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తెలిపారు. శాసన మండలి విప్‌గా ఎన్నికైన అనంతరం గూడూరు పట్టణానికి వచ్చిన మేరీగ మురళీధర్‌కు వైఎస్సార్సీ శ్రేణులు ఘన స్వాగతం పలికి గూడూరు పట్టణంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు మురళీధర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గూడూరు పట్టణంలో పలుమార్గాల మీదుగా వైఎస్సార్సీ నాయకులు ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక సంయుక్త నగర్‌లో సమావేశం నిర్వహించారు. నియోజవర్గం పరిధిలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన వైఎస్సార్సీ నాయకులు శాసనమండలి విప్ ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ తాను వైఎస్సార్సీలో చేరిన నాటి నుండి అంకితభావంతో పార్టీ కోసం పని చేసుకుంటూ ముందుకు వెళ్లానని పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ కోసం పనిచేస్తున్న వారిని గుర్తించి వారికి అవకాశాలు గౌరవం కల్పించాలని ఆ క్రమంలో తనకు ఎమ్మెల్సీ పదవితో పాటు శాసన మండలి విప్‌గా నియమించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివయ్య సన్నిధిలో మహారాష్ట్ర మాజీ సిఎం రాహుకేతుదోష నివారణ పూజలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు చేసుకుంటున్న మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్

**శ్రీకాళహస్తి, అక్టోబరు 12 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను గురువారం రాహుకాల సమయంలో మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుతం డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ తన అనుచరులతో జరిపించుకున్నారు. ఆయనకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో భారీ స్వాగత ఏర్పాటు చేసారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఒ కె వి సాగర్‌బాబు సారథ్యంలో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహించే కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. వెంటనే ఇఒ ఆదేశాలతో ఎఇఓలు సతీష్‌మాలిక్, ధనపాల్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు పర్యవేక్షించారు. ఆయనకు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించారు. వేద పండితులు బాలసుబ్రమణ్యం, హేమంత శర్మ, సంఘమేశ్వరశాస్త్రి, రాకేష్‌శర్మ ప్రభాకర్ శర్మలు పూజలు జరిపించారు. తరువాత అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.

**కాటేజీల ఏర్పాటుకు సహకరించండి:**

మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పంచభూత లింగాల్లో ఒకటైన వాయులింగేశ్వరుని దర్శనం కోసం వచ్చిన ఫడ్నవీస్‌ను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కలసి ఆలయాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి మహారాష్ట్ర నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి భక్తులు వస్తున్నారని కాబట్టి ఇక్కడ దేవస్థానం లోబావిలో కాటేజీల పథకాన్ని రూపొందించిందని తిరుమల తరహాలో శ్రీకాళహస్తీశ్వరాలయ అభివృద్ధి కోసం పాటు పడుతుందని వివరించారు.

మహార్ష్ట ప్రభుత్వం ఇక్కడ కాటేజీలను నిర్మాణానికి సహకరించాలని కోరారు. పర్యాటక శాఖలో శ్రీకాళహస్తికి అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. కాటేజీల నిర్మాణానికి సంబంధించి దేవస్థానం స్థలం కేటాయిస్తుందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉపముఖ్యమంత్రికి విన్నవించారు. ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రతిపాదనలను ప్రభుత్వంలో చర్చించి ఆమోదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బోర్డు సభ్యులు రమాప్రభ, పాండు, జూలుగంటి సుబ్బారావు, కొండూరు నరసింహులు, సుబ్బరాయులు తదితరులు పాల్గొన్నారు.

# గురువుకు ప్రత్యేక పూజలు హోమాలు

## సాయిబాబాకు అభిషేకాలు

## ప్రత్యేక అలంకారాలు

**శ్రీకాళహస్తి, అక్టోబరు 12 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడశాభిషేకాలు నిర్వహించారు. గురువారం జరిగిన ప్రత్యేక అభిషేకాల సందర్భంగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పాల్గొన్నారు. ఆయనతో పాటు ఆలయ ఇఒ కెవి సాగర్‌బాబు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి పాల్గొన్నారు.

పట్టణంలోని చెన్నై రోడ్డులో వెలసిన సాయిబాబా, కర్నాలవీధిలో బాబాగుడిలో భక్తులు బాబా విగ్రహానికి విశేష సేవలు, పాలాభిషేకాలు నిర్వహించారు. గురువారం ఆలయాలకు భక్తుల తాకిడి పెరిగింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**విశేషాలంకరణలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచిపోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం నాయక్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు, అభిషేకాలను ఆలయ ఉపప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.



సాయిబాబా ఆలయంలో షిరిడిసాయికి విశేషాలంకరణ దృశ్యం



# రెండు కేసుల్లో 25 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

## 21 ఎర్రచందనం దుంగలు, లారీ, రెండు టూవీలర్లు, గొడ్డళ్లు స్వాధీనం

**తిరుపతి కార్పొరేషన్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** కర్నూలు, అన్నమయ్య జిల్లాలో 21 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని 25 మంది స్మగ్లర్లను టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేసారు. వారి నుంచి ఒకలారీ, రెండు ద్విచక్రవాహనాలు, రంపాలు, గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్సు డిఎస్పిలు మురళీధర్, చెంచుబాబుల ఆధ్వర్యంలో కడప, రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐలు నరేష్, ఆలీబాషా టీములు రాబడిన సమాచారం మేరకు కర్నూలు జిల్లా వైపు కూంబింగ్ చేపట్టారు. చాగలమర్రి దగ్గర ఇరమడక వైపు వస్తున్న లారీని తనిఖీ చేయగా, అందులో 20 మంది స్మగ్లర్లు కనిపించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వీరు సిరసెల్ల రిజర్వు ఫారెస్టు నందు డంప్ చేసిన 11 ఎర్రచందనం దుంగలను, లారీని స్వాధీనం చేసుకున్నారు. 22 మంది నిందితులను అరెస్టు చేసారు. మరో సంఘటనలో ఆర్ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ మురళీధర్ రెడ్డి టీమ్ రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ నుంచి రాజంపేట చిట్వేల్ రేంజ్ రెడ్డి వారిపల్లి వైపు కూంబింగ్ చేపట్టారు. పెద్దకోన వంక వద్ద కొందరు వ్యక్తులు రెండు మోటారు సైకిళ్ల పక్కన పెట్టి అనుమానాస్పదంగా కనిపించారు. వీరి టాస్క్‌ఫోర్సు అధికారులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా, వారిలో ముగ్గురిని పట్టుకున్నారు. వారి వద్ద 10 ఎర్రచందనం దుంగలను, మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురుని అరెస్టు చేసారు. ఈ రెండు కేసులను సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ రఫీలు తిరుపతి టాస్క్‌ఫోర్సు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ దుంగలు సుమారు టన్నుకు పైగా ఉండగా, రూ. 60 లక్షలు ఉండవచ్చునని అంచనా వేశారు. ఆపరేషన్లలో పాల్గొన్న సిబ్బందికి కర్నూలు రేంజి డిఐజీ సెంథిల్ కుమార్ రివార్డులను ప్రకటించారు. విలేకరుల సమావేశంలో ఆర్ఐ సురేష్, కుమార్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నారా భువనేశ్వరిని కలిసిన మహిళలు, కొమరవోలు వాసులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 12, ప్రభాతవార్త:** టిడిపీ అధినేత నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపేందుకు మహిళలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రాజమహేంద్రవరం రూరల్, రాజానగరం నియోజక వర్గాలతో పాటు భువనేశ్వరి దత్తత తీసుకుని అభివృద్ధి చేసిన కొమరవోలు గ్రామస్థులు గురువారం రాజమహేంద్రవరంలో ఆమెను కలిసి సంఘీభావం తెలిపారు. చంద్రబాబు అరెస్టుతో తాము ఎంతో మనోవేదనకు గురయ్యామని చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆందోళనలు చేస్తున్న విషయాన్ని భువనేశ్వరి దృష్టికి తీసుకొచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజల్లో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయన్నారు. నిత్యం రాష్ట్రం కోసం శ్రమించే చంద్రబాబును జైలులో పెట్టడాన్ని ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ తమకు అండగా నిలుస్తున్న ప్రతీఒక్కరికీ రుణపడి ఉంటామన్నారు. త్వరలోనే చంద్రబాబు విడుదలై మళ్లీ ప్రజా క్షేత్రంలోకి వస్తారని భువనేశ్వరి అన్నారు.

**భువనేశ్వరిని కలిసిన పార్టీ సీనియర్ నేతలు..**

నారా భువనేశ్వరిని పలువురు టిడిపి సీనియర్ నేతలు గురువారం కలిశారు. మాజీ మంత్రులు యనమల రామకృష్ణుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కెఎస్ జవహర్ భువనేశ్వరిని కలిశారు. చంద్రబాబు అరెస్టుపై పార్టీ పరంగా జరుగుతున్న కార్యక్రమాలు ఆమెకు వివరించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమంతో పాటు అభివృద్ధి

## డిసెంబర్ నాటికి టిడ్కో ఇండ్ల పంపిణీ

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమంతోపాటు అభివృద్ధి పరుగులు తీస్తోందని, డిసెంబర్ నాటికి టిడ్కో ఇండ్ల పంపిణీ పూర్తిచేస్తామని ప్రభుత్వవిప్, టిటిడి పాలక మండలి సభ్యులు, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించి, పూర్తయిన రోడ్డును ప్రారంభించారు. తెలంగాణాలోని చెర్వుమాధవరం ట్యాంక్ వద్దకు వెళ్ళి సాగునీటి సమస్య పరిష్కారంపై మెరుపువేగంతో పర్యటించిన విప్ ఉదయభాను అనంతరం పెనుగంచిప్రోలు మండల పరిధిలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కూడా పాల్గొని ప్రజలకు తమ ప్రభుత్వంచేసిన మేళ్ళను వివరిస్తూ పాదయాత్ర కొనసాగించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జగ్గయ్యపేట నుండి బలుసుపాడు గ్రామానికి పోవు మార్గంలోగల టిడ్కో ఇండ్లను పరిశీలించి ఇక్కడ మౌళిక సదుపాయాలను కల్పించి డిసెంబర్ చివరి వారం నాటికి లబ్ధిదారులకు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం భూ యజమానులకు, ఎల్ అండ్ టి సంస్థకు బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేయటం వలన జాప్యం వాటిల్లిందని, బకాయిలను పూర్తిగా చెల్లించి, మూడు దశల్లో అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించిన తర్వాతనే డిసెంబర్‌లో లబ్ధిదారులకు అప్పగిస్తామన్నారు. పట్టణంలోన చిల్లకల్లు రోడ్డులో కృష్ణానగర్ ప్రాంతానికి రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన 300 మీటర్ల సిమెంట్ రోడ్డును ఆయన గురువారం ప్రారంభించారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో సంక్షేమంతోపాటు అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణాలోని చెరువుమాధవరం ట్యాంక్ వద్దకు వెళ్ళి అక్కడి ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి నందిగామ బ్రాంచి కెనాల్‌కు ట్యాంక్ నుండి నీటిని విడుదల చెయ్యాలని కోరటం జరిగిందని, రెండు, మూడు రోజుల్లో నందిగామబ్రాంచి కెనాల్‌కు సాగునీరు విడుదల చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కాగా ఆటోనగర్‌లో జాతీయ రహదారిపై కోటి రూపాయల నిధులతో చేపట్టిన నూతన ఏపిఎస్ ఆర్టీసి బస్‌స్టేషన్ పనులను పరిశీలించారు. ఇక్కడ ఎలక్ట్రికల్ బస్సులకు ఛార్జింగ్ పాయింట్ కూడా ఏర్పాటు జరుగుతుందన్నారు. కాగా జగ్గయ్యపేటలో ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజనం శిబిరంలో అన్నదానం గురువారానికి 72 రోజులకు చేరుకోగా 930 మంది పేదల ఆకలిని తీర్చారు. కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, శ్రీదుర్గమ్మ ఆలయ ధర్మకర్త నంబూరి రవి, వైస్‌ఛైర్మన్స్ తుమ్మల ప్రభాకర్, హఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, పూట్ల నాగేశ్వర రావు, కఠారి హరిబాబు, కన్నమాల శామ్యూల్, బాజీ తదితర కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేట వద్ద నిర్మిస్తున్న హైవే-ఆర్టీసి బస్టాండ్ పనులు పరిశీలిస్తున్న సామినేని ఉదయభాను



# పాతకోట నివాసి నూనెపల్లి హరినాథ్

## హైకోర్టున్యాయమూర్తిగా సిఫార్సు

**పగిడ్యాల, అక్టోబరు 12,ప్రభాతవార్త** రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పోస్టులకు న్యాయవాదుల పేర్లను కేంద్రానికి సిఫార్సు చూస్తూ సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ డీవై.చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల కొలి జియం సిఫార్సుచేసిన వారిలో హైకోర్టులో డిప్యూటీ సోలిసిటర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వ హిస్తున్న నూనెపల్లి హరినాథ్‌తోపాటు మరో ముగ్గరు ఉన్నారు. అందులో ప్రథముడు ఉమ్మడి కర్నూలు జిల్లా పగిడ్యాల మండలం ప్రాతకోట గ్రామానికి చెందిన నూనెపల్లి హరినాథ్‌ను హైకోర్టు న్యాయమూర్తిగా సిఫార్సుచేసినట్లు సమాచారం తెలియడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రాతకోట గ్రామానికి చెందిన క్రిష్ణవేణి, బాలవెంకటరెడ్డి దంపతులకు నూనెపల్లి హరినాథ్ 1972లో జన్మించారు. 1987లో 10 తరగతి హైదరాబాద్‌లో పూర్తిచేశారు. 1989లో ఇంటర్ , 1994లో ఏలూరు సిఆర్‌రెడ్డి న్యాయకళాశాల నుంచి న్యాయవాదిపట్టాపొందారు. సీనియర్ న్యాయవాది రవివద్ద న్యాయవాదిగా వృత్తి ప్రారం బించారు. అనంతరం 2000లో స్వతంత్రంగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు.

# శరన్నవరాత్రులకు విశాఖ శారదా పీఠానికి ఆహ్వానం

## రాష్ట్ర ప్రముఖులకు ఆహ్వానాలు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 12, ప్రభాతవార్త' :** ఇంద్రకీలాద్రి, విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం 15 నుండి జరిగే శరన్నవరాత్రులకు విచ్చేసి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకోవాలని దేవస్థానం నూతన ఈవో కెఎస్ రామారావు, ఛైర్మన్ కర్నాటి రాంబాబు'లు ఆహ్వానం పలికారు. గురువారం ఈవో ఛైర్మన్‌లు విశాఖ శారద పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామిజీ, ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మానందంద్ర స్వామీజి వార్లకు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత, దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, దేవదాయ శాఖ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ కరికల్ వలెవన్, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్'లకు శరన్నవరాత్రి ఉత్సవాల విచ్చేవలసినదిగా ఆహ్వానించారు.

**- హుండీలు లెక్కింపు :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం 6వ అంతస్తులో ఆలయ ఈవో కెఎస్ రామారావు, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, బచ్చు మాధవీ కృష్ణ, దేవదాయ శాఖ అధికారులు, ఎస్‌పిఎఫ్, 1టౌన్ పోలీసు సిబ్బంది, బ్యాంకు అధికారుల సమక్షములో జరిగిన హుండీల లెక్కింపులో 16 రోజులకు గాను రూ.2,30,88,508/-లు కానుకలు సమకూరాయి. వీటిలో 671గ్రాములు బంగారం రూపకముగా, 5కేజీల 615 గ్రాములు వెండి రూపకముగా, యుఎస్ఎ డాలర్లు-1431, కెనడా-55 డాలర్లు, ఆస్ట్రేలియా-5 డాలర్లు, సింగపూర్-57 డాలర్లు, ఇంగ్లాండ్-5పౌండ్లు, మలేషియా-1రింగెట్, ఒమాన్-0.5 రియాల్, ఖతార్-23దిర్హామ్స్, యుఏఈ-135 దిర్హామ్స్, కువైట్-17.5 దినార్లు, ఈ హుండీ ద్వారా రూ.80,103/-లు కానుకల రూపములో సమర్పించుకున్నారు.

**- దుర్గమ్మకు 35.9 గ్రాముల**



విశాఖ శారద పీఠాధిపతికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న ఛైర్మన్

**బంగారు ఎనామిల్ హారం :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన దుర్గమ్మకు అలంకారం నిమిత్తం 35.9 గ్రాముల బంగారు ఎనామిల్ హారాన్ని ఆలయాధికారులకు విరాళముగా అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయాధికారులు ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటము అందచేశారు.

# చంద్రబాబును అరెస్ట్ చేయించి పైశాచిక ఆనందం పొందుతున్నారు

## - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట మండలం కె అగ్రహారంలో బాబుతో నేను సైతం కార్యక్రమంలో ఇంటింటి పర్యటన చేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** ఏ నేరానికి పాల్పడని చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసు బనాయించి, అరెస్ట్ చేయించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిఎం జగన్మోహనరెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని, వాస్తవాలను ప్రజలకు తెలియజెప్పేందుకే తాము బాబుతో నేను సైతం కార్యక్రమంలో ఇంటింటి పర్యటన చేపట్టామని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని కౌతావారి అగ్రహారం, పట్టణంలోని 17వ వార్డు కాగితాల బజార్‌లో గురువారం జరిగిన బాబుతో నేను సైతం కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ అసమర్ధత కారణంగా ఐటి కంపెనీలు అన్నీ వెళ్ళిపోయాయని విమర్శించారు. ఆంధ్రా ప్రాంత ఐటి నిపుణులు అందరూ హైదరాబాద్, బెంగ్లూర్ వంటి నగరాలకు వెళ్ళి ఉద్యోగాలుచేసే పరిస్థితి వచ్చిందన్నారు. 2024లో తిరిగి టిడిపి అధికారంలోకి తీసుకురావటం ద్వారా మాత్రమే చంద్రబాబు మన రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురాగలరన్నారు. ఐటి కంపెనీలు మొత్తం వైజాగ్, అమరావతి, తిరుపతి మూడు ప్రాంతాల్లో విస్తారంగా చంద్రబాబు ఆధ్వర్యంలో వస్తాయని, నారా లోకేష్ ఈరాష్ట్ర యువతకు ఉజ్వల భవిష్యత్‌ను కల్పించగలరన్నారు.

కాగా కార్యక్రమంలో టిడిపి నాయకులు కొఠారు సత్యనారాయణప్రసాదు, కట్టా వెంకట నరసింహారావు, గుండ్ల కృష్ణారావు, భరతం లక్ష్మి, అనుమాల వేదాద్రి, సిహెచ్ హుస్సేన్, కె గంగరాజు, ఆర్ రవి, ఏ అయ్యప్ప, కె సురేష్, షేక్ నాగుల్‌మీరా, ఇజ్జగాని బాలసైదా, ఆవుల సాయి, బొడ్డు జయగౌడ్, ఆవుల నాని, పల్లెబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు. కాగా రాజగోపాల్ ఏర్పాటుచేసి కొనసాగిస్తున్న అన్నక్యాంటీన్ గురువారానికి 465 రోజులకు చేరుకుంది.

# వైభవంగా శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

## వృద్ధులు, దివ్యాంగులు చంటి పిల్లల తల్లిదండ్రుల దర్శనాలు రద్దు

**తిరుపతి, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి** తిరుమల శ్రీ వారి ఆలయంలో అక్టోబరు 15 నుండి 23వ తేది వరకు జరగనున్న నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అక్టోబరు 19న జరుగుతున్న గరుడ వాహన సేవ దర్శనాన్ని ఎక్కువ మంది భక్తులకు కల్పించాలనే ఉద్దేశంతో రాత్రి 7 గంటలకు బదులుగా సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభించాలని టిటిడి నిర్ణయించింది. అదే విధంగా ఎక్కువ మంది సామాన్య భక్తులకు మూలమూర్తి దర్శనం కల్పించేందుకు వీలుగా ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలను టిటిడి రద్దు చేసింది. స్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన గరుడసేవను దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు ముందురోజు నుండే గ్యాలరీలో నిరీక్షిస్తుంటారు. వారి సౌలభ్యం మేరకు టిటిడి ఈ నిర్ణయం తీసుకుంది. ఆగమశాస్త్రం ప్రకారం సూర్యాస్తమయం తరువాతే రాత్రి వాహనసేవ నిర్వహిస్తారు. కాగా అక్టోబర్ 19న సాయంత్రం 6.15 గంటలకు సూర్యాస్తమయం అవుతుంది. ఆ తరువాత సాయంత్రం 6.30 గంటలకు గరుడసేవ ప్రారంభమవుతుంది. గతంలో రాత్రి 9 గంటలకు గరుడసేవ ప్రారంభమవుతుండగా, ఆ సమయాన్ని రాత్రి 7 గంటలకు మార్చారు ప్రస్తుతం ఆగమ సలహామండలి నిర్ణయం మేరకు గరుడసేవ సమయాన్ని అరగంట ముందుకు మార్చడం జరిగింది. కాగా బ్రహ్మోత్సవాల్లో ఎక్కువ మంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించేందుకు వీలుగా ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలను టిటిడి రద్దు చేసింది. ఆలయంలో అష్టదళ పాదపద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది. ముందస్తు ఆర్జిత బ్రహ్మోత్సవం సేవా టికెట్లు బుక్ చేసుకున్న భక్తులకు నిర్దేశిత వాహనసేవకు అనుమతిస్తారు. అక్టోబరు 14న అంకురార్పణ కారణంగా సహస్రదీపాలంకార సేవను టిటిడి రద్దు చేసింది.



గరుడు వాహనం పై శ్రీ వారు (ఫైల్ ఫోటో)

# ఆయనకు పిచ్చి ముదిరిందని స్పష్టమవుతోంది: లోకేష్ కామెంట్

**అమరావతి, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్లుగా దోచుకోవటం, దాచుకోవటం, దాడులు చేయటం తప్పించి చేసిన అభివృద్ధి శూన్య మని తెదెపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యనించారు.. ఈమేరకు ఆయన ట్వీట్ చేశారు.. సిఎంగా చేసిన మంచి పని ఒక్కటీ లేదన్నారు. సైకో అయిన జగన్‌కి అధికారమదం ఎక్కిందన్నారు.. ఫ్రస్టేషన్ పీక్స్ చేరి పిచ్చిగా మాట్లాడుతున్నారని, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ లపై జగన్ ప్రేలాపనలు చూస్తుంటే పిచ్చి ముదిరిందని స్పష్టం అవుతోందన్నారు.

# 14 నుండి 23 వరకు శ్రీ వేదాంత దేశికర్ సాలకట్ల ఉత్సవం

**తిరుమల, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి** తిరుపతిలోని గోవిందరాజస్వామి వారి ఆలయానికి అనుబంధంగా ఉన్న వేదాంత దేశికర్ ఆలయంలో అక్టోబర్ 14 నుండి 23వ తేది వరకు సాలకట్ల ఉత్సవం జరగనుంది. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఘంటా స్వరూపులు వేదాంతదేశికర్, వీరి జయంతిని పురస్కరించుకుని ఈ ఉత్సవం నిర్వహిస్తారు. ఉత్సవాల చివరి రోజైన అక్టోబరు 23న శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి వారు శ్రీ వేదాంత దేశికర్ ఆలయానికి వేంచేపు చేస్తారు. అక్కడ శాత్తుమొర, ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీ వారి ఆలయం నుంచి అప్పా పడిని ఊరేగింపుగా తెచ్చి శ్రీ వేదాంత దేశికర్ వారికి సమర్పిస్తారు. ఈ ఉత్సవం కారణంగా గోవిందరాజస్వామి వారి ఆలయంలో ఊంజల్ సేవను టిటిడి రద్దు చేసింది. శ్రీ వెంకటేశ్వర స్వామి వారు జన్మించిన భాద్రపద మాసం శ్రవణ నక్షత్రంలోనే వేదాంత దేశికర్ సుమారు 750 సంవత్సరాల క్రితం కాంచీపురంలోని తూప్పుల్ అగ్రహారంలో పుట్టారు. ఈయన స్వామి వారిని కీర్తిస్తూ దయా శతకం అనే స్తోత్రం రచించారు. శ్రీవారి సుప్రభాతం రచించిన ప్రతివాద భయంకర అణ్ణన్‌కు వేదాంత దేశికర్ గురువర్యులు అని తెలిపారు.

# రిలేనిరాహారదీక్షలు, ఇంటింటి ప్రచారం, ప్రజావేదికలు

## - చంద్రబాబు అరెస్టుపై కొనసాగిన పార్టీశ్రేణుల ఆందోళన



**అమరావతి, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణుల నిరసనలు 30వ రోజు కొనసాగాయి.. రిలే నిరాహార దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలతోపాటు యూనిట్ స్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని, స్కిల్‌డెవలప్‌మెర్ , ఇన్నర్‌రింగ్‌రోడ్, ఫైబర్ నెట్ అంశాల్లో ఏం జరిగిందన్న విషయం వివరించారు.. అనంతరం ప్రజావేదికలు నిర్వహించారు.. జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రిలేనిరాహార దీక్ష శిబిరం వద్ద తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ, మణి దంపతుల ఆధ్వర్యంలో చంద్రబాబు కోసం తొమ్మిదిరోజుల నవగ్రహశాంతి హోమం ఉదయం 5 గంటలకు ప్రారంభించి చంద్రబాబు త్వరగా బయటకు రావాలని చంద్రబాబు నక్షత్ర, గోత్ర నామాలు, రోహిణి నక్షత్రం, పునగసీల గోత్రంతో శాస్త్రయుక్తంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆయా నిరసన కార్యక్రమంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమెమ్మెల్యేలు, పట్టణ, గ్రామ పార్టీ నాయకులు ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# దొంగదారిలో రాజధాని తరలింపు

## మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త** మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ఎంవిపి కాలనీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధానిని దొంగదారిలో తరలించేందుకు ఉత్తరాంధ్రరాంధ్ర వెనుకబాటు పేరుతో చీకటి జీవో విడుదల .... ఉత్తరాంధ్ర వెనుకబాటు నాలుగున్నరేళ్లకు గుర్తుకొచ్చిందా ఇంత కాలం ఆయన ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం చేసింది శూన్యం విశాఖకు రాజధాని తరలిస్తామన్న ప్రకటన తప్ప... హైకోర్టు తీర్పు అడ్డంకిగా మారండంతో దొడ్డిదారిని రాజధాని తరలిస్తున్నారు. ఇక అమరావతిలో మిగిలేది కేవలం సాధారణ ఉద్యోగులు మాత్రమే ప్రభుత్వ రికార్డుల్లో అమరావతే రాజధాని...వాస్తవంలో విశాఖ రాజధాని అన్నమాట! రుషికొండ పై పర్యాటక శాఖకు చెందిన దృడంగా ఉన్న రీసార్టు ను కొల్లగొట్టి ఏపీటీడీసీ 65ఎకరాల్లో విదేశీ స్వదేశీ పర్యాటక కులను ఆకట్టుకునేలా సమీకృత పర్యాటక సముదాయం నిర్మిస్తున్నట్లు ప్రకటించి నమ్మబలికించారు.ఆరోగ్యం, విద్య, నీటిపారుదల రావాణా అనుసంధానత వంటి అనేక రంగాల్లో ఉత్తరాంధ్ర ఎంతో వెనుకబడి ఉందనే ఒంకతో జీవో తెచ్చారు. అప్పటి ఒక మంత్రి మో విదేశీ పర్యాటకులను ఆకట్టుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో 7స్టార్ హోటల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆ తర్వాత మరొక మంత్రిమో రుషికొండ పై భవనాలు కట్ట కూడదా? అక్కడ సీ ఎం ఉండకూడదా? అంటారు మరొక మంత్రేమో ఈ నిర్మాణాలు ప్రభుత్వ అవసరాల కోసమే అ ంటూ స్పందించారు. తర్వాత వైకాపీ అధికారిక ట్విటర్లో సీఎం క్యాంపు కారా ్యలయంగా రుషికొండ అంటూ వెబ్సైట్లో ఫోటోలతో ట్వీట్ చేశారు... ఇది వైరల్ కావడంతో మరుసటి రోజు వాటిని తొలగించారు. రిసార్ట్స్ పేరిట రుషికొండను బోడిగుండు చేసి సీఎం క్యాంపు కార్యాలయం కోసం సుమారు రూ. 270 కోట్ల భారీ ఖర్చుతో విలాసవంతమైన భవనాన్ని శరవేగంతో నిర్మించారు రిసార్టు పనులు కోసం రెండు దశల్లో మొత్తం రూ. 168.47కోట్లు లాండ్ స్కేపింగ్ కాంపౌండ్ వాల్ లైటింగ్ కు రూ. 8.58కోట్లు రోడ్లు కాల్వలు పార్కింగ్ సౌకర్యాలు కోసం రూ. 16.40కోట్లు నీటి సరఫరా విద్యుత్ మురుగునీటి, సంబంధిత పనులకు రూ. 29.80కోట్లు ఇంటీరియల్ నిర్మాణాల ఆకృతుల కోసం రూ. 19కోట్లు, ఏపీ గ్రీనింగ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 10ఎకరాల్లో లాండ్ స్కాపింగ కోసం 4.20కోట్లు, కంటైనర్ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు రూ. 7కోట్లు , 10కి.మీ పైగా భూగర్భ కేబుల్ ఏర్పాటుకు రూ. 14.73కోట్లు ఇంత ఖర్చు చేసి ముఖ్యమంత్రి విలస భవనం కట్టుకుని ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం పోగొట్టడం అంటే ఇదేనా? సీఎం కుటుంబానికి అత్యంత సన్నిహితులైన అర్కిటెక చ్చర్లతో భవన నిర్మాణాలకు సంబంధించిన ఇంటీరియర్ డిజైన్ వరకు అన్ని పనులు చేయిస్తున్నారు. ఇందుకు ఏకంగా రూ. 19కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. ఇప్పటి వరకు రుషికొండలో ఏం జరుగు తుందో ఎవ్వరికీ తెలియకుండా ఇనుప రేకులతో కంచె ఏర్పాటు చేసి గుట్టచప్పుడు కాకుండా నిర్మాణాలు పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. తాజాగా కంచె ముసుగు తొలగించి ప్రవేశద్వారం, ప్రహరీ నిర్మాణాల పనులు బహాటంగానే చేపడుతున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని పర్యవేక్షించాలి ఉన్నతాధికారులు కూడా అందుబాటులో ఉండాల నీ జీవోలో తెలిపారు. ప్రాజెక్ట్ పేరుతో అనుమతులు తీసికుని అతి రహస్యంగా అక్రమంగా ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించారన్నారు.

# మా నేత స్కిల్ కేసులో అవినీతికి పాల్పడలేదని నిరూపిస్తా

## మీరు నిరూపించగలరా

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** మా నాయకుడు స్కిల్ కేసులో ఎలాంటి అవినీతికి పాల్పడలేదని తాను నిరూపిస్తానని, చంద్రబాబు అవినీతికి పాల్పడలేదని ఎవరైనా నిరూపించగలరా? అని సజ్జల విసిరిన సవాల్‌ను తాను నిరభ్యంతరంగా స్వీకరిస్తున్నానని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పేర్కొన్నారు. గురవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబును ఎత్తేసిన సంగతి నాకు తెలియదు.. నేను లండన్‌లోఉన్నానని జగన్ చెప్పటం పెద్ద అబద్ధం అని అన్నారు.. ఆరోజు లండన్ నుంచి డిఐజి రఘురామిరెడ్డి, సిఐడి చీఫ్ సంజయ్, ప్రభుత్వ సలహాదారుడు సజ్జలతో వీడియో కాన్ఫరెన్స్‌లో జగన్ మాట్లాడింది నిజం కాదా? అని ప్రశ్నించారు.ఈ రకంగా చంద్రబాబును అరెస్టు చేస్తే, జగన్ 43 వేల కోట్ల దోపిడీని వైఎస్ సహకరించినందుకు ఆయనకు ఎంతకాలం శిక్ష పడాలని అన్నారు. సజ్జల విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నామని, టైమ్, డేట్, ప్లేస్ మీరు చెప్పినా సరే, మమ్మల్ని చెప్పమన్నా సరే నేను సిద్ధం అన్నారు. చర్చక నాతోపాటు పట్టాభి వస్తారని, మీరు ఎంతమందినైనా తెచ్చుకోండి మాకెలాంటి అభ్యంతరం లేదన్నారు. న్యాయనిర్ణేతలుగా సీనియర్ పాత్రికేయులు, నిష్ణాతులైన అడ్వకేట్‌లను పెడదామన్నారు. మేం అధికారంలోకి వచ్చాక అవినీతి పనులను వదలమని, ప్రస్తుతం చంద్రబాబును ఉంచిన బ్యారెక్‌లోనే జగన్‌ను పెడతామని వర్ల రామయ్య హెచ్చరించారు.

# సిఎం కెసిఆర్ వల్లే ప్రతిఇంటికి వాటర్ కనెక్షన్ సాధ్యమైంది

## మిషన్ భగీరథ పథకంపై మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** స్వతంత్ర భారతదేశంలో ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్‌ను అందించేందుకు మిషన్ భగీరథ పథకాన్ని తీసుకుని వచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి కెటిఆర్ అన్నారు. దేశంలోన ప్రతిఇంటికి వాటర్ కనెక్షన్ ఇచ్చిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల జాబితాను ది ఇండియన్ ఇండెక్స్ అనే సంస్థ ట్వీట్ చేసింది. ఈ జాబితాలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. దీనిపై మంత్రి కెటిఆర్ స్పందించారు. తెలంగాణ అగ్రస్థానంలో ఉండటంపై హర్షం వ్యక్తం చేస్తూ రీ ట్వీట్ చేశారు. విజన్ ఉన్న కెసిఆర్ తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉండటం కారణంగానే ఇది సాధ్య మైందన్నారు. ఈ పథకం తెలంగాణలో విజయవంతమైతే తరువాతే కేంద్ర ప్రభుత్వం హర్‌ఘర్ జల్ పథకాన్ని తీసుకుని వస్తున్నాయని, ఈ రోజు తెలం గాణ ఏదిచేస్తే మిగిలినరాష్ట్రాలు అనుసరిస్తున్నాయని మంత్రి కెటిఆర్ వెల్లడించారు.

# డిఎస్సీ పరీక్షలు వాయిదా?

**తెలంగాణ, అక్టోబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థాని సంస్థల పాఠశాలల్లోని ఉపాధ్యాయుల భర్తీ కోసం నవంబర్‌లో నిర్వహించనున్న డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్సీ) పరీక్షలు వాయిదా పడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఉన్నందున ఈ పరీక్షలను వాయిదా వేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో 5089 ఉపాధ్యాయుల పోస్టులకు డీఎస్సీ నిర్వహించనున్నారు. నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. అప్పటి నుంచి ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు డిసెంబర్ 3న జరిగే కౌంటింగ్ వరకు అదే విధుల్లో కొనసాగుతారు. ఈ నేపథ్యంలో నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాల్సిన డీఎస్సీ పరీక్షలను ఎలా నిర్వహించాలనే ఆలోచనలో పాఠశాల విద్య శాఖ ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే నవంబర్ 2, 3 తేదిల్లో నిర్వహించాలని ప్రకటించిన గ్రూప్-2 పరీక్షలను టీఎస్‌పీఎస్సీ వాయిదా వేసి వచ్చే ఏడాది జనవరి 6, 7 తేదిల్లో నిర్వహించనున్నట్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాల్సిన డీఎస్సీ పరీక్షలను కూడా వాయిదా వేస్తారా? లేకపోతే యధావిధిగా నిర్వహిస్తారా? అనే సందేహంగా మారింది. వాస్తవంగా రాష్ట్రంలో నవంబర్ 30న పోలింగ్ ఉన్నందున అదే రోజు నిర్వహించాల్సిన సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పరీక్షను తప్పకుండా వాయిదా వేయాల్సిందే.

## జాతీయ సినిమా దినోత్సవం సందర్భంగా

# నేడు మల్టీప్లెక్స్‌లో రూ.99కే సినిమా

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** జాతీయ సినిమా దినోత్సవం సందర్భంగా మల్టీ ప్లెక్స్ థియేటర్లలో 99 రూపాయలకే సినిమా చూసే అవకాశం ప్రేక్షకులకు కలుగనుంది. ఈ నెల 13వ తేదీన జాతీయ సినిమా దనోత్సవం కావడంతో ఈ ఒక్క రోజునే మల్టీ ప్లెక్స్ థియేటర్లలో కేవలం 99 రూపాయలకే టికెట్లను బుక్ చేసుకోవచ్చని మల్టీ ప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఈ ఆఫర్‌ను ప్రకటించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా గురువారం వెల్లడించింది. అయితే ఈ ఆఫర్ కేవలం ఎంపిక చేసిన నగరాలు, థియేటర్లలో మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ ఆఫర్ దాదాపు 4 వేల కంటే ఎక్కువ స్క్రీన్‌లలో అందుబాటులో ఉంటుందని తెలిపింది. ఇప్పటికే విడుదలైన సినిమాలతో పాటు, ఈ నెల 13వ తేదీన రిలీజయ్యే సినిమాలకు కూడా ఈ 99 రూపాయల ఆఫర్ వర్తించనుంది.

ఇక ఈ ఆఫర్ పీవీఆర్, ఐనాక్స్, సినీ పోలీస్, మిరాజ్, సిటీప్రైడ్, ఏషియన్, ముక్తా ఏ2, మూవీ టైమ్, వేవ్, ఎం2కే, డిలైట్ వంటి ప్రముఖ థియేటర్లలో అందుబాటులో ఉండనుంది. ఇక మరో నిబంధన ఏమిటంటే కేవలం ఆన్ లైన్‌లో టికెట్లను బుక్ చేసుకున్న వారికి మాత్రమే ఈ ఆఫర్ వర్తించనుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14